జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 24 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 252 | వెల: రూ.5 | పేజీలు: 08
RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో
# ఇసుక దోపిడి?

-ఒకచోట పర్మిషన్- మరోచోట డంపింగ్

-లబ్ధిదారులకు తెలియకుండానే ఇసుక అనుమతులపై అనుమానాలు

-ట్రాక్టర్ యజమానుల ఇష్టానుసారం

**బషీరాబాద్ జూన్ 23 ప్రజాజ్యోతి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఉచితంగా లేదా రాయితీపై అందించే ఇసుక విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లతో ఇసుక పర్మిషన్ తీసుకొని వాటిని అసలు నిర్మాణ స్థలాలకు కాకుండా ఇతర ప్రదేశాలలో డంపింగ్ చేస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతుంది. ఒక లబ్ధిదారుడి పేరుతో జారీ చేసిన ఇసుక పర్మిషన్ లెటర్ ను నెల రోజుల వరకు వినియోగిస్తున్నారు ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది లబ్ధిదారులకు తమ పేర్లపై ఇసుక అనుమతులు జారీ అయిన విషయం కూడా తెలియదని గ్రామస్తుల పేర్కొంటున్నారు. లబ్ధిదారుల పేర్లతో తీసుకున్న ఇసుకను ప్రైవేటు వ్యక్తుల

- మిగతా 2లో





# ధాన్యం కుంభకోణం ప్రకంపనలు



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తున్నది. రూ.91 లక్షల విలువైన ధాన్యం అక్రమంగా అమ్ముకోవడం, ఏడుగురిపై కేసు నమోదు కావడం, అందులో అధికార పార్టీ నాయకులు ఉన్నట్టు ఆరోపణలు రావడం తీవ్ర కలకలం రేపుతున్నది. ఇటు కోనరావుపేట మండలంలోనూ మూడు వడ్ల లారీలు మాయం కావడం ఎన్నో అనుమానాలకు తావిస్తున్నది. ఈ నేపథ్యంలో అధికారులు, పోలీసులు లోతుగా ఆరా తీస్తుండడంతో అక్రమార్కుల్లో వణుకు పుడుతున్నది. ఇదే సమయంలో వరుస ఘటనలను కలెక్టర్ సీరియస్‌గా తీసుకున్నారు. ధాన్యం అక్రమ తరలింపుపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్‌ను ఆదేశించారు. విచారణ నివేదిక రాగానే .. తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ప్రభుత్వ ధాన్యం అక్రమ తరలింపు కేసులో రిమాండ్‌కు వెళ్లిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కే రాజశేఖర్‌ను విధులను తొలగిస్తూ సోమవారం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడిన మరొకరిని రిమాండ్‌కు తరలించినట్టు సిరిసిల్ల పట్టణ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. రుద్రంగి మండలానికి చెందిన గడ్డం నర్సారెడ్డి.. అపారెల్ పార్క్ గోదాం లో పనిచేస్తున్న విజయ్‌కుమార్, గణేశ్‌తో కలిసి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారు.

## తాండూర్ రూరల్ సిఐ,డీస్పీ కార్యాలయాలను
# తనిఖీ చేసిన ఎస్పీ

కార్యాలయ రికార్డులు కేసుల నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం చేయొద్దు

గ్రామీణ ప్రాంతాలకు పోలీస్ సేవలను విస్తరిస్తాం

ప్రజలతో సన్నిహిత సంబంధాన్ని పెంచుతాం

వార్షిక తనిఖీలో భాగంగానే రూరల్ సీఐ, తాండూర్ డిఎస్పి కార్యాలయాల తనిఖీ

వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా



# ఉప్పరిగూడ రైతు వేదికలో విత్తన మేళా..

**విత్తన మేళాను ప్రారంభించిన పిఐసి చైర్మన్ పాండురంగారెడ్డి**
**రైతులకు అందుబాటులో మాన్యమైన విత్తనాలు ఎరువులు**

**ఇబ్రహీంపట్నం జూన్ 23 ప్రజాజ్యోతి:**

ఉప్పరిగూడ రైతు వేదికలో విత్తన మేళాను, పిఐసి చైర్మన్ పాండురంగారెడ్డి ప్రారంభించినారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, పిఎసిఎస్ ఉప్పరిగూడ రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళాకు ముఖ్యఅతిథిగా హాజరైన పిఐసి చైర్మన్ ఏదుళ్ల పాండురంగారెడ్డి ప్రారంభించారు. అనంతరం రైతులకు కొనుగోలు చేసిన విత్తనాలను అందజేశారు. ఈ యొక్క విత్తన మేళాలో వరి సన్న స్వల్పకాలిక రకాలయినటువంటి =చీ=-15048, తెలంగాణ సోనా, ఖచీవీ-1638, ఎమీ సోనా, అదేవిధంగా జొన్న, పప్పు దినుసులు, కూరగాయల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచారు. నానో యూరియా, నానో డీఏపీ వంటి ఎరువులను



ప్రోత్సహించే ఉద్దేశంతో రైతు వేదికలో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పలు రకాల విత్తనాల పై రైతులకు అవగాహన కల్పించి అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతు వేదికలతో పాటు సొసైటీలో అందుబాటులో ఉన్నాయని, కాబట్టి రైతులందరూ వ్యవసాయ అధికారుల సలహా సూచనలు తీసుకొని మంచి దిగుబడి నిచ్చే రకాలను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని రైతులను కోరారు. మీ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న రైతులు స్వల్పకాలీక రకం ఖచీవీ1638, =చీ= 15048 వరి విత్తనాలు, నానో యూరియా, పచ్చ జొన్న (గ్రూప్ 2) విత్తనాలు, కూరగాయ విత్తనాలు కొనుగోలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్లు, ఇంచార్జి ఏడిఏ విద్యాదారి, ఏఈఓ శ్రవణ్, సృజన, హార్టికల్చర్ అధికారి నవీన, హెచ్ఈఓ నగేష్, విత్తన డీలర్లు, రైతులు మెట్టు అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నడికుడి శ్రీనివాస్, పండల శేఖర్, డోకురి లింగారెడ్డి, వెంకటేష్, మోహన్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో బూత్ లేవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకం









**అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం ద**
**బూత్ లేవల్ ఏజెంట్లు బాధ్యతగా తీసుకోవాలి**
**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**మైలార్దేవుపల్లి లోని దుర్గా కన్వెన్షన్ లో బూత్ లేవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం**
**ముఖ్య అతిథులుగా పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,**
**విజయ డైరీ చైర్మన్ గుప్త అమిత్ రెడ్డి**

**రాజేంద్రనగర్, జూన్ 23 (ప్రజా జ్యోతి)**

ఎన్నికల ప్రక్రియలో బూత్ లేవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకం అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి లోని దుర్గా కన్వెన్షన్ లో నిర్వహించిన ఎస్ఐఆర్ పై అవగాహన బూత్ లేవల్ ఏజెంట్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొని అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్లు బి ఎల్ వో ల తో కలిసి అర్హులైన ప్రతి ఓటు తీసేయకుండా చూడాలన్నారు. అదేవిధంగా చనిపోయిన, డబల్ ఓట్లు ఉన్న ఓటర్లను తొలగించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. కొత్త ఓట్లు ఏమైనా ఉంటే నమోదు చేయించాలన్నారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ కొత్త ఓట్ల నమోదు ప్రక్రియ పై ఏజెంట్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకుడికి, కార్యకర్తకు ఉందన్నారు. పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్, జైపాల్ రెడ్డి,సానెం శ్రీనివాస్ గౌడ్,గణేష్ గుప్త,ప్రేమ్ దాస్ గౌడ్,జల్లపల్లి నరేందర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, నాయకులు దూడల వెంకటేష్ గౌడ్, సరికొండ వెంకటేష్, కర్ణాకర్ గౌడ్,ధనుంజయ్,జహంగీర్ ఖాన్, గడ్డం శేఖర్ యాదవ్, కోటేశ్వర్ గౌడ్, ఎలుగని ప్రభాకర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, సంజయ్ యాదవ్,దండు ఇస్త్రారి, ప్రభాకర్, ప్రేమ్ గౌడ్, మాధవ రెడ్డి,ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, బూత్ లేవల్ ఏజెంట్లు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్‌నగర్ 60 గజాల స్థలాల సమస్యపై ఉప ముఖ్యమంత్రిని కలిసిన ప్రజాప్రతినిధులు

**సర్వే నెం.151 భూ సమస్య పరిష్కారానికి**
**చర్యలు తీసుకుంటామని హామీ**
**గ్రామ ప్రజల వినతికి సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**మొయినాబాద్, జూన్ 23 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 151లో ఉన్న 60 గజాల స్థలాల సమస్యను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్ మాజీ సర్పంచ్ పల్లగొల్ల మల్లేష్ యాదవ్, 10వ వార్డు కౌన్సిలర్లు పల్లగొల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్, షాబాద్ కిషన్, బిల్లపాటి కవిత ఎల్లేష్, మాజీ వార్డు సభ్యుడు వాజిర్ షాబాద్ దాస్ తదితరులు ఉప ముఖ్యమంత్రిని కలిసి సమస్యను



వివరించారు. సర్వే నెంబర్ 151లోని 60 గజాల స్థలాలకు సంబంధించి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజాప్రతినిధులు వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు కూడా పాల్గొని తమ సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల విజ్ఞప్తిని శ్రద్ధగా విన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమస్య పరిష్కారానికి



అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. ఆయన సానుకూలంగా స్పందించడంతో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. సమస్య త్వరితగతిన పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

# భూగర్భ జలాలను పెంపొందించేవి ఇంకుడు గుంతలు

**ఇంకుడు గుంతలను సందర్శించిన ఎంపీడీవో**

**యాచారం, జూన్ 23 (ప్రజాజ్యోతి)**

: సామాజిక ఇంకుడు గుంతల ద్వారా వర్షం నీరు, మురుగనీరు భూమిలోనికి ఇంకేలా ఉపయుక్తంగా ఉంటాయని ఎంపీడీవో రాధా రాణి పేర్కొన్నారు. మంగళవారం తులెఖుర్ద్ లో సామాజిక ఇంకుడు గుంతలను ఎంపీడీవో అధికారులతో కలిసి సందర్శించారు. ఊరి చివరన ఏర్పాటుచేసే ఇంకుడు గుంతలు మురికి నీరు నిల్వ ఉండకుండా దోహదపడడంతో పాటు వర్షం నీరు భూమి లోపలికి ఇంకిపోయి భూగర్భ జలాల మట్టం పెంపొందించేలా దోహదపడుతుందన్నారు. నర్సరీని సందర్శించి మొక్కలు ఏపుగా పెరిగేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించి క్రమం తప్పకుండా రికార్డులన్నీ పొందుపరచాలని సూచించారు. కాగా ఇప్పటివరకు నల్లవెల్లి లో 2, మాల్ లో 3, కొత్తపల్లిలో 1, 6 ఇంకుడు గుంతలు పూర్తయ్యాయని నిధులు గ్రామపంచాయతీల ఖాతాల్లోకి సర్దుబాటు చేయబడ్డాయన్నారు.. తులేకుర్ద్ లో 2, తాడిపర్తి లో 2, నిర్మాణ దశలో కొనసాగుతున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా కాంట్రాక్టర్లకు సూచించినట్లు చెప్పారు.



# గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

**సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్**
**సిద్దాపూర్ లో 5 బోరు మోటర్ ఏర్పాటు**

**కొత్తూర్ జూన్ 23 (ప్రజా జ్యోతి)**





సిద్దాపూర్ గ్రామ అభివృద్ధే నా లక్ష్యం అని సర్పంచ్ బాసు నాయక్ అన్నారు. మంగళ వారం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల నుండి నూతన బోర్ మోటర్ ను సర్పంచ్ బాసు నాయక్ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల నుండి కాలనీలో నీటి సమస్య ఉందని తెలుసుకున్న వెంటనే బోరు వేయించి మోటార్ బిగించినట్లు సర్పంచ్ బాసు నాయక్ తెలియజేశారు. అలాగే గ్రామంలో ఇప్పటివరకు ఐదు బోరు మోటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలే లక్ష్యం

**మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి**
**విత్తన మేళాను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్**

**చేవెళ్ల జూన్ 23(ప్రజా జ్యోతి):**





రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికల్లో చేపట్టిన విత్తన మేళా కార్యక్రమాన్ని మంగళవారం చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రైతులకు సాగులో అవసరమైన విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు వారం రోజుల పాటు విత్తన మేళా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్లు, శైలజ ఆగి రెడ్డి, అత్తెలి మనీషా అనంత్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, చేవెళ్ల డివిజన్ ఏడీఏ సురేష్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి శంకర్ లాల్,ఉద్యాన శాఖ అధికారి కీర్తి, ఏఈఓలు, హెచ్ఈఓలు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# భర్త అదృశ్యం.. బోయిన్‌పల్లి పోలీసులకు భార్య ఫిర్యాదు

**బోయిన్ పల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి):**



బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం, మర్రి ప్రియ అనే మహిళ సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన భర్త మర్రి గణేష్ ఈ నెల 14 ను ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడని, అప్పటి నుంచి తిరిగి ఇంటికి రాలేదని పేర్కొంది. గతంలో కూడా అతడు పలుమార్లు ఇంటి నుంచి వెళ్లిపోయి నెలల తరబడి తిరిగి రాకుండా ఉండేవాడని ఫిర్యాదులో తెలిపింది. బంధువులు, పరిచయస్తులు, పొరుగువారి వద్ద విచారించినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదని పేర్కొంది. మరో మహిళతో అతడికి వివాహేతర సంబంధం ఉందని, ప్రస్తుతం ఆమె వద్దే ఉంటున్నాడని అనుమానం వ్యక్తం చేసింది. భార్య ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి పోలీసులు క్రైమ్ నంబర్ 379/2026 కింద మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కిరాణా సరుకుల కోసం వెళ్లి మహిళ అదృశ్యం

**బోయిన్ పల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి):**




బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కిరాణా సరుకులు కొనుగోలు చేసేందుకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన రంజులతా జెనా గత నెల రోజులుగా తన బావ రఘునాథ్ బిశ్వాల్ ఇంట్లో ఉంటోంది. ఈ నెల 20న దుకాణానికి కిరాణా సరుకులు తీసుకురావడానికి వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. బంధువులు, పొరుగువారి వద్ద విచారించినప్పటికీ ఎలాంటి సమాచారం లభించకపోవడంతో రఘునాథ్ బిశ్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి పోలీసులు క్రైమ్ నంబర్ 372/2026 కింద మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సర్వే 218 రైతులకు న్యాయం చేయాలి ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన రామకృష్ణ గౌడ్

**150 ఎకరాల అసైన్డ్ భూములకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**
**రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తానన్న పెద్దమంగళారం కౌన్సిలర్**

**మొయినాబాద్, జూన్ 23 (ప్రజా జ్యోతి)**



ప్రభుత్వం సర్వే నెంబర్ 218లో సేకరించిన 150 ఎకరాల అసైన్డ్ భూములకు సంబంధించిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని పెద్దమంగళారం కౌన్సిలర్ చెగూరి రామకృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. భూ సేకరణ జరిగి చాలా కాలం గడిచినా ఇప్పటివరకు రైతులకు సరైన పరిహారం అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం మొయినాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) పార్థసారథి రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసి రైతుల సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు. భూములను ప్రభుత్వ అవసరాల కోసం సేకరించినప్పుడు రైతులకు సకాలంలో నష్టపరిహారం అందించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, "రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. ప్రభుత్వం తీసుకున్న భూములకు సంబంధించిన పరిహారం వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. సర్వే 218 రైతులకు న్యాయం జరిగే వరకు వారి తరఫున పోరాటం కొనసాగిస్తాను" అని తెలిపారు. రైతుల సమస్యలపై స్పందిస్తూ అధికారులను కలవడం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టాలను అర్థం చేసుకుని న్యాయం కోసం కృషి చేస్తున్న రామకృష్ణ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చొరవతో తమకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో గందరగోళం.. పరస్పర ఆరోపణలతో ఉద్రిక్తత

**బోయిన్‌పల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి):**

తెలంగాణలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్ -- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై అవగాహన కల్పించే ఉద్దేశంతో మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఇంపీరియల్ గార్డెన్స్‌లో నిర్వహించిన సదస్సు కొంతసేపు ఉద్రిక్తంగా మారింది. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ ఏజెంట్లు, బీఎల్ఓలు, ఆర్పీలు పాల్గొన్న ఈ సమావేశంలో పరస్పర ఆరోపణలు, అభ్యంతరాల నేపథ్యంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో ఎస్ఐఆర్ ప్రక్రియ వల్ల ఓటర్లకు ఎలాంటి నష్టం లేదని, దీనివల్ల కలిగే ప్రయోజనాలపై అధికారులు వివరణ ఇచ్చారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరించారు. ఈ సందర్భంగా బీజేపీ అధికార ప్రతినిధి బీఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ కొందరు బీఎల్ఓలు, ఆర్పీలు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, అలాంటి వారిపై అధికారులు తీసుకునే చర్యలపై వివరణ కోరారు. ఆయన వ్యాఖ్యలపై సమావేశంలో పాల్గొన్న కొందరు





బీఎల్ఓలు, ఆర్పీలు అభ్యంతరం వ్యక్తం చేయగా, కాంగ్రెస్ నాయకులు కూడా స్పందిస్తూ వేదిక వద్దకు వచ్చి నిరసన తెలిపారు. దీంతో సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది జోక్యం చేసుకుని, ఇది రాజకీయ సమావేశం కాదని, అందరూ తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని, వాటికి అధికారులు సమాధానం ఇస్తారని పేర్కొంటూ పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం సమావేశాన్ని ముగించారు. అయితే సమావేశం ముగిసే సమయంలో పరస్పర వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. మతపరమైన వ్యాఖ్యలు, నినాదాలపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, కావాలనే విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సమావేశం నుంచి నిష్క్రమించారు. మరోవైపు బీజేపీ నాయకుల వ్యాఖ్యల వల్లే సదస్సు వాతావరణం దెబ్బతిన్నదని కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు ఆరోపించారు. మంగళవారం జరిగిన ఘటనపై విచారణ జరుగుతోందని, పరిస్థితులకు బాధ్యులైన వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అలాగే కొందరు బీఎల్ఓల పనితీరుపైనే అభ్యంతరాలు వ్యక్తం చేశామని, మొత్తం వ్యవస్థను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయలేదని, సంబంధిత అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద, అధికారులు దేవేందర్ తదితరులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ ఏజెంట్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో ఏసీబీ సోదాలు.. కోట్ల ఆస్తుల వెలికితీత

**నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డిపై కేసు.. 11 ప్రాంతాల్లో తనిఖీలు**

**అల్వాల్ 23 ప్రజా జ్యోతి**





ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన ఆరోపణలపై నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో కోట్ల రూపాయల విలువైన స్థిర, చర ఆస్తులను అధికారులు గుర్తించారు. అవినీతి పద్ధతులు, అనుమానాస్పద మార్గాల ద్వారా తనకు తెలిసిన ఆదాయ వనరులకు మించి భారీ ఆస్తులు సంపాదించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, అవినీతి నిరోధక చట్టం-1988 (2018 సవరణలతో) సెక్షన్ 13(1)(బి), 13(2) కింద మల్లారెడ్డిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా అల్వాల్‌లోని ఆయన నివాసంతో పాటు కుటుంబ సభ్యులు, బినామీలు, సన్నిహితులకు సంబంధించిన మొత్తం 11 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. సోదాల్లో నాలుగు నివాస గృహాలు, ఒక వాణిజ్య భవనం, ఎనిమిది ఖాళీ స్థలాలు, 10.23 ఎకరాల వ్యవసాయ భూమిని అధికారులు గుర్తించారు. అలాగే సుమారు రూ.3.31 లక్షల నగదు, రూ.50 లక్షల బ్యాంకు నిల్వలను గుర్తించారు. మల్లారెడ్డి భార్యతో పాటు కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న మూడు బ్యాంకు లాకర్లను కూడా అధికారులు గుర్తించారు. విచారణలో భాగంగా ఆ లాకర్లను త్వరలో తెరవనున్నట్లు ఏసీబీ వెల్లడించింది. అదనంగా ఒక గ్రాండ్ విటారా కారు, ఒక టీవీఎస్ స్కూటీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల విలువ సుమారు రూ.3 కోట్లుగా అంచనా వేస్తున్నప్పటికీ, మార్కెట్ విలువ దీనికంటే అనేక రెట్లు అధికంగా ఉండే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఇంకా మరిన్ని ఆస్తులపై పరిశీలన కొనసాగుతోందని, కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని ఏసీబీ తెలిపింది. అనంతరం నిందిత అధికారి మల్లారెడ్డిని నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు వెల్లడించింది.

**లంచం డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేయండి: ఏసీబీ**

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేసినట్లయితే ప్రజలు వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. అలాగే 94404 46106 వాట్సాప్ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.

## అల్వాల్ ఎంఆర్ఓ కార్యాలయంలో బీఎల్‌వోలు - బీఎల్ఏల సమావేశం



**అల్వాల్, జూన్ 23 ప్రజా జ్యోతి**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా అల్వాల్ ఎంఆర్ఓ కార్యాలయంలో బీఎల్‌వోలు (బూత్ లెవల్ ఆఫీసర్లు), బీఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు, బీఎల్ఏలు ఓటర్ల వద్దకు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను ఎలా పూర్తి చేయించాలి, వాటిని సక్రమంగా సేకరించి బీఎల్‌వోలకు ఎలా అందజేయాలి అనే అంశాలపై వివరమైన అవగాహన కల్పించారు. అలాగే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యత, ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా వివరించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు నమోదు అయ్యేలా కృషి చేయడంతో పాటు, జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎంఆర్ఓ రాములు, డిప్యూటీ తహసీల్దార్ పృథ్వీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, రమ్యశ్రీతో పాటు బీఎల్‌వోలు, బీఎల్ఏలు మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో ఓటరు జాబితా నవీకరణపై అవగాహన కార్యక్రమం

**అల్వాల్ 23 ప్రజా జ్యోతి**





ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓటరు జాబితా నవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఇంటింటికి తిరిగి వాస్తవ సమాచారాన్ని సేకరించడం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలు, విధివిధానాల గురించి వివరంగా తెలియజేశారు. అధికారులు మాట్లాడుతూ, ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ఉండేలా బీఎల్‌వోలు మరియు బీఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలనలు నిర్వహించాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో సూపరింటెండెంట్ నీలిమ, ఏఎంసీ యాదగిరి, మాస్టర్ ట్రైనర్ నరసింహ, మంజులత, నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, లడ్డు స్వామి, ప్రేమ్ కుమార్, కృష్ణ, వీనస్ మేరీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన బీఎల్ఏలు, బీఎల్‌వోలు మరియు అఖిలపక్ష నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రజలకు చేరువ చేస్తూ, ఎన్నికల నిర్వహణలో ఖచ్చితత్వం మరియు పారదర్శకతను మరింత మెరుగుపర్చేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

## చిన్నారుల విద్యాభివృద్ధికి చేయూతనివ్వాలి

**జన్మదిన వేడుకను సేవా కార్యక్రమంగా మార్చిన అత్తెల్లి శ్రీనాథ్‌రెడ్డి**






**చేవెళ్ల జూన్ 23(ప్రజా జ్యోతి):**

చిన్నారుల భవిష్యత్తు బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని సామాజిక కార్యకర్త అత్తెల్లి శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. తన కుమార్తె వీహరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం చేవెళ్లలోని బాలబడి (4వ కేంద్రం)లో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు బ్యాగులు, పలకలు, బలపాలు తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, తల్లులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా అత్తెల్లి శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు ఆనందంగా బాలబడికి హాజరవుతూ విద్యపై ఆసక్తి పెంచుకునేలా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జన్మదిన వేడుకలను సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, తల్లులకు నాణ్యమైన పోషకాహారం అందించడంతో పాటు విద్యాబోధనను మరింత మెరుగుపర్చాలని సిబ్బందికి సూచించారు. భవిష్యత్తులోనూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహకారం కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్ భారతి శ్రీనాథ్ రెడ్డిని అభినందించి, వీహరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు భవానీ, జగన్నాథ్‌రెడ్డి, పూర్వి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.బి.నగర్ బూత్ లెవల్ ఏజెంట్లకు ఎస్ ఐ ఆర్( సర్ )పై శిక్షణా కార్యక్రమం.

**రంగారెడ్డి జూన్ 23 (ప్రజా జ్యోతి)**

ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల (బి ఎల్ ఎ)కు సరూర్ నగర్ లోని జ్యోతి క్లబ్ లో ఎస్ ఐ ఆర్ ( సర్) పై శిక్షణ ఎల్బీనగర్ డిసి బోనగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటర్ జాబితాను 100 శాతం ఎలాంటి లోపాలు లేకుండా తయారు చేయడమే సర్ లక్ష్యమని అధికారులు తెలిపారు. బి ఎల్ ఏ లు చాలా బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఏఎంసి ఖదీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు.. జీవితమే ముద్దు

**కొత్తూరు సిఐ నర్సయ్య**

**కొత్తూరులో డ్రగ్స్ పై ర్యాలీతో అవగాహన సదస్సు**

**కొత్తూర్ జూన్ 23 (ప్రజా జ్యోతి)**







చిన్నతనంలోనే జీవితాన్ని విచ్ఛిన్నం చేసుకోవద్దని "డ్రగ్స్ వద్దు.. జీవితమే ముద్దు " అని కొత్తూరు సిఐ నర్సయ్య అన్నారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో సీఐ నర్సయ్య ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..విద్యార్థుల జీవితంలో చదువుతో పాటు సంస్కారం,క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని,వారు డ్రగ్స్, మద్యం,ధూమపానం వంటి వ్యసనాలకు బానిస కాకుండా చూసుకోవడం అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. డ్రగ్స్ రకరకాల మొక్కల నుండి ఉత్పత్తి అవుతాయని సీఐ నరసయ్య తెలిపారు. ఉదాహరణకు గంజాయి, కోకేయిన్,పొగాకు వంటి పదార్థాలు శుద్ధి చేసిన మొక్కలు ఉత్పత్తుల నుంచె వస్తాయని సిఐ నర్సయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## షోకాజ్ నోటీసు ఇవ్వకుండా ఎలా సస్పెండ్ చేస్తారు?

**బీఆర్ఎస్ చర్యపై సత్యనారాయణ చారి ఆగ్రహం**

**మండల అధ్యక్షుడు బీ-ఫాం టికెట్లు అమ్ముకున్నారు**

**పార్టీ అధిష్టానం విచారణకు ఆదేశించాలి**

**చేవెళ్ల జూన్ 23 (ప్రజా జ్యోతి):**



ఎలాంటి ముందస్తు షోకాజ్ నోటీసు ఇవ్వకుండా తనను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ కోసం తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పనిచేస్తున్న తనపై ఎలాంటి కారణం లేకుండా చర్యలు తీసుకోవడం అన్యాయమన్నారు. సస్పెన్షన్ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని పార్టీ అధిష్టానాన్ని కోరారు. చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మండల పార్టీ అధ్యక్షుడు బీ-ఫాం టికెట్లు అమ్ముకున్నారని, ఈ వ్యవహారంపై పార్టీ అధిష్టానం వెంటనే విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. విచారణ జరిగితే అసలు విషయాలు బయటకు వస్తాయని అన్నారు. పార్టీ అధ్యక్ష పదవిలో ఉన్న వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సి ఉండగా, తమ పరిధిలో కనీసం కౌన్సిలర్ స్థానాన్ని కూడా గెలిపించుకోలేకపోయారని విమర్శించారు. ఇలాంటి వారిని పార్టీ పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తనపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసేలా పార్టీ పెద్దలు చర్యలు తీసుకోవాలని సత్యనారాయణ చారి కోరారు.

## రైతు ఫిర్యాదుతో క్యాబేజీ పంట పరిశీలన

**ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తాం**

**వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు**

**చేవెళ్ల జూన్ 24(ప్రజా జ్యోతి):**



పామెన గ్రామానికి చెందిన రైతు దవల్గారి నరేందర్‌రెడ్డి పొలంలోని క్యాబేజీ పంటను చేవెళ్ల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ లాల్ ఉద్యాన శాఖ అధికారులు కీర్తి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విగ్నేశ్వర వెజిటబుల్ నర్సరీ, నాగర్‌గూడ నుంచి ఓఆర్‌బీఎల్ ఉత్తమ్ క్యాబేజీ రకానికి చెందిన 30 వేల నారును కొనుగోలు చేసిన రైతు.. మార్చి 25వ తేదీన తన పొలంలో నాటారు. పంట కాయలు పెద్దగా వచ్చినప్పటికీ అనంతరం కుళ్లిపోవడంతో రైతు ఆందోళనకు గురయ్యారు. విత్తనం లోపం కారణంగానే పంట నష్టపోయిందని రైతు చేవెళ్ల వ్యవసాయ శాఖ అధికారి, ఉద్యాన శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు పొలాన్ని సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన వివరాలతో నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని అధికారులు తెలిపారు.

## శ్యామప్రసాద్ ముఖర్జీ త్యాగానికి నిజమైన నివాళి:ఎమ్మెల్సీ మల్క కొమరయ్య




**శేరిలింగంపల్లి,జూన్ 23 (ప్రజాజ్యోతి):**

హైదరాబాద్ బిజెపి స్టేట్ ఆఫీస్ లో మంగళవారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు,ప్రముఖ జాతీయవాది, విద్యావేత్త అయిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ వర్ధంతి బలిదాన్ దివస్ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాజీ గవర్నర్ లు విద్యాసాగర్ రావు,దత్తాత్రేయ, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తో కలిసి శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య దేశ సమైక్యత కోసం పాటుపడుతూ, కాశ్మీర్ ఇండియాలోనే ఉండాలని శ్యామప్రసాద్ కల నేడు నెరవేరిందని స్మరించుకున్న బిజెపి పెద్దలు ప్రధాని మోదీ హయాంలో అటు వెస్ట్ బెంగాల్ లో బిజెపి గెలుపు, ఇటు ఇండియాలో కశ్మీర్ కలవడం సంతోషకరం వక్తలు భారతదేశ సమగ్రత, ఐక్యత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఎమ్మెల్సీ కొమరయ్య అన్నారు.

# పడాల వెంకటస్వామి మృతి.. చేవెళ్లలో విషాదం



సీనియర్ నేతకు నివాళులర్పించిన మహేందర్ రెడ్డి, కాలే యాదయ్య





చేవెళ్ల జూన్ 23(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు, చేవెళ్ల సీనియర్ నాయకుడు పడాల వెంకటస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో పలువురు నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్యలు వెంకటస్వామి పార్థివదేహానికి పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి వెంకటస్వామితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన కుమారులు ప్రభాకర్, శ్రీనివాస్‌లను ఓదార్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకటస్వామి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. చేవెళ్ల ప్రాంతం ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. పడాల వెంకటస్వామి పార్టీ అభివృద్ధికి, ప్రజా సేవకు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పలుగుట్ట జనార్దన్‌రెడ్డి, మొయినాబాద్ మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్, షాబాద్ దర్శన్, రామేశ్వర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, రామచంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మంగళారం భూ వివాదానికి కొత్త మలుపు

**సర్వే నెం.212 భూమిపై వివాదం మళ్లీ తెరపైకి**
**రెవెన్యూ రికార్డులు, కోర్టు తీర్పులపై చర్చ**
**1954 నుంచి 2026 వరకు భూమి యాజమాన్యంపై పలు పరిణామాలు**
**సొసైటీ విక్రయాలపై స్పెసిఫిక్ పర్ఫార్మెన్స్ దావా**
**2007లో కొనుగోలుదారులకు అనుకూలంగా కోర్టు తీర్పు**
**2011లో కోర్టు ఆదేశాలతో 16 ఎకరాల రిజిస్ట్రేషన్**
**ఆర్‌డీఓకు దరఖాస్తుతో కొత్త వివాదానికి శ్రీకారంలి**
**తహసీల్దార్ చర్యలపై వారసుల అభ్యంతరాలు**
**హైకోర్టు, క్రిమినల్ కోర్టులను ఆశ్రయించిన కుటుంబ సభ్యులు**

మొయినాబాద్, జూన్ 22 (ప్రజా జ్యోతి):

మొయినాబాద్ మండలంలోని పెద్ద మంగళారం గ్రామ శివారులో ఉన్న సర్వే నెం.212 భూమికి సంబంధించిన వివాదం తాజాగా మరోసారి చర్చనీయాంశంగా మారింది. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, పలు కోర్టుల తీర్పులు, అనంతర పరిపాలనా చర్యలు ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి.

అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల ప్రకారం 1954-55 సంవత్సరంలో సర్వే నెం.212లోని 15 ఎకరాల 19 గుంటల భూమి చదువు కిష్టయ్య పేరిట పట్టాదారు, ఖాస్తుదారుగా నమోదై ఉన్నట్లు తెలుస్తోంది. అనంతరం ఆయన మరణంతో భూమి హక్కులు ఆయన కుమారుడు చదువు గండయ్య పేరిట కొనసాగినట్లు రికార్డులు సూచిస్తున్నాయి. చదువు గండయ్య తన జీవితకాలంలో 1986 సంవత్సరంలో ఐదు ఎకరాలు, 1988లో మరో రెండు ఎకరాల 20 గుంటల భూమిని హైదరాబాద్‌కు చెందిన శ్రీ రాఘవేంద్ర కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్‌కు రిజిస్టర్డ్ దస్తావేజుల ద్వారా విక్రయించినట్లు సమాచారం. అనంతరం 2002 జూలై 27న గండయ్య మరణించగా, మిగిలిన 7 ఎకరాల 32 గుంటల భూమి ఆయన పేరిటనే రెవెన్యూ రికార్డుల్లో కొనసాగినట్లు పేర్కొంటున్నారు.

ఇదిలా ఉండగా, శ్రీ రాఘవేంద్ర కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వే నెంబర్లు 210, 211, 212లలోని మొత్తం 16 ఎకరాల భూమిని గొట్టిముక్కల శ్రీనివాస్ రాజ్, సురేష్ రెడ్డిలకు విక్రయించేందుకు అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కుదుర్చుకుంది. అయితే పూర్తి స్థాయి రిజిస్ట్రేషన్ జరగకపోవడంతో కొనుగోలుదారులు 2005లో ఎల్‌బీనగర్ 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో స్పెసిఫిక్ పర్ఫార్మెన్స్ దావా నెం.413/2005 దాఖలు చేశారు. ఈ కేసులో 2007లో కోర్టు శ్రీనివాస్ రాజ్, సురేష్ రెడ్డిలకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు తెలుస్తోంది. అనంతరం తీర్పు అమలులో భాగంగా ఎగ్జిక్యూషన్ పిటిషన్ దాఖలు చేయగా, 2010 డిసెంబర్ 31న ఎల్‌బీనగర్ 2వ అదనపు జిల్లా జడ్జి చేవెళ్ల జూనియర్ సివిల్ జడ్జికి లేఖ రాసి సొసైటీకి చెందిన భూములను కొనుగోలుదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని సూచించినట్లు సమాచారం. దీని మేరకు చేవెళ్ల జూనియర్ సివిల్ జడ్జి శంకర్‌పల్లి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి అధికారిక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. కోర్టు సూపరింటెండెంట్ సావిత్రి దేవి ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించేందుకు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, 2011 జనవరి 18న డాక్యుమెంట్ నెం.401/2011 ద్వారా సర్వే నెంబర్లు 210, 211, 212లలోని 16 ఎకరాల భూమి శ్రీనివాస్ రాజ్, సురేష్ రెడ్డిల పేరిట రిజిస్ట్రేషన్ జరిగినట్లు రికార్డులు సూచిస్తున్నాయి.



తాజాగా 2025 జూన్ 20న శ్రీనివాస్ రాజ్, సురేష్ రెడ్డిలు సర్వే నెం.212లో మిగులు భూమిగా పేర్కొంటున్న ఆరు ఎకరాల భూమిని తమ పేరిట నమోదు చేయాలని కోరుతూ చేవెళ్ల ఆర్‌డీఓకు దరఖాస్తు సమర్పించినట్లు తెలిసింది. ఈ దరఖాస్తును విచారణ నిమిత్తం మొయినాబాద్ తహసీల్దార్ కార్యాలయానికి పంపినట్లు సమాచారం. అయితే ఈ చర్యలను చదువు గండయ్య కుటుంబ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తమ కుటుంబానికి సంబంధం లేకుండా జరిగిన దావా ఆధారంగా భూమి హక్కులు బదిలీ చేయడం చట్టబద్ధం కాదని వారు వాదిస్తున్నారు. ఈ మేరకు తమ న్యాయవాది ద్వారా తహసీల్దార్‌కు లీగల్ నోటీసు జారీ చేసి, సంబంధిత దరఖాస్తును తిరస్కరించాలని కోరినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల ఆరోపణల ప్రకారం, వారి అభ్యంతరాలు పెండింగ్‌లో ఉండగానే 2026 ఫిబ్రవరి 27న ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డుల్లో ఆరు ఎకరాల భూమికి సంబంధించిన మార్పులు చోటుచేసుకున్నాయని చెబుతున్నారు. ఈ మార్పులు ఎలా జరిగాయనే అంశంపై సందేహాలు వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారుల చర్యలను ప్రశ్నిస్తున్నారు.

ఈ నేపథ్యంలో చదువు గండయ్య కుమారుడు చదువు కిష్టయ్య హైకోర్టును ఆశ్రయించడంతో పాటు రాజేంద్రనగర్ 12వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో చీటింగ్, మోసం ఆరోపణలతో ప్రైవేట్ క్రిమినల్ కేసు కూడా దాఖలు చేసినట్లు సమాచారం. మరోవైపు భూమిపై తమ హక్కులు చట్టబద్ధమైనవేనని కొనుగోలుదారుల వర్గం పేర్కొంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వ్యవహారానికి సంబంధించిన అంశాలు మొయినాబాద్ పోలీస్ స్టేషన్, రెవెన్యూ శాఖ అధికారులు మరియు సంబంధిత న్యాయస్థానాల పరిధిలో విచారణలో ఉన్నట్లు సమాచారం. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ భూ వివాదానికి సంబంధించిన తుది నిజానిజాలు అధికారిక విచారణలు, న్యాయస్థానాల తుది తీర్పుల అనంతరం మాత్రమే పూర్తిగా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి





**జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మమతా మోహన్ రెడ్డికి సన్మానం**

మొయినాబాద్, జూన్ 23 (ప్రజా జ్యోతి)

భారతీయ జనతా పార్టీ సిద్ధాంత కర్తల్లో ఒకరైన శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ సందర్భంగా మొయినాబాద్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన దేశ సమైక్యత కోసం చేసిన సేవలను స్మరించుకుని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన పడమటి మమతా మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, కావలి శ్రీశైలం, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, కొత్తపురం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీకాంత్, కౌన్సిలర్లు జగపతి, కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు జ్ఞానేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, అశోక్, వెంకటేష్, లక్ష్మీపతి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం పార్టీ నినాదాలతో ఉత్సాహభరితంగా కొనసాగింది.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన అధికారులు
## 2వ వార్డు సభ్యులు వంగ సంజీవరెడ్డి

యాచారం, జూన్ 23 (ప్రజాజ్యోతి):



కొత్తపల్లిలో రెండవ వార్డులో విద్యుత్ అధికారులు లో ఓల్టేజి సమస్యను పరిష్కరించారు. రెండవ వార్డులో లో ఓల్టేజి సమస్యతో ఇబ్బందులు పడుతుండగా ఇకనుంచి ఆ సమస్య ఉండకూడదని విషయాన్ని రెండవ వార్డు సభ్యులు వంగ సంజీవరెడ్డి ఇతరులు విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన విద్యుత్ అధికారులు 25 కెవి మినీ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. విరిగిపోయిన స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని సంజీవరెడ్డి విద్యుత్ ఏఈ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. లో వోల్టేజ్ సమస్యకు సహకరించిన విద్యుత్ సిబ్బందికి సంజీవరెడ్డి, పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి మైనంపల్లి హనుమంతరావుకు ఆహ్వానం

బోయిన్‌పల్లి, జూన్ 23 (ప్రజాజ్యోతి):



ఓల్డ్ బోయిన్‌పల్లిలోని అస్మత్‌పేట్‌లో ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు జరగనున్న శ్రీ శివదుర్గ ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ధార్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, హోమాలు, మహా అన్నదాన కార్యక్రమాల వివరాలను హనుమంతరావుకు వివరించి, మహోత్సవాలకు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన మైనంపల్లి హనుమంతరావు, శ్రీ శివదుర్గ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్, వెంకటేష్ ,అరుణ్ గౌడ్, చిన్న, సహించ , దండగుల సందీప్, చరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్ లో న్యూరోసర్జరీ, స్పైన్ కేర్ సేవలు

**మలక్ పేట్, యశోదా ఆసుపత్రిలో శస్త్రచికిత్స విజయవంతం**
**ఇబ్బంది లేకుండా, పూర్తి స్వతంత్రంగా మళ్లీ నడవగలుగుతున్నారు**
**మలక్పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం**

ఇబ్రహీంపట్నం జూన్ 23 ప్రజాజ్యోతి:



మలక్ పేట్, యశోదా ఆసుపత్రిలో క్లిష్టమైన మల్టీ-లెవల్ స్పైన్ డీకంప్రెషన్ మరియు స్టెబిలైజేషన్ శస్త్రచికిత్స విజయవంతం కావడం జరిగిందని, మంగళవారం ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద సంస్థ డాక్టర్లు తెలిపారు. రోగులకు అందుబాటులో ఉన్న అత్యాధునిక న్యూరోసర్జరీ, స్పైన్ కేర్ సేవలకు నిదర్శనమని, యశోద ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. హైదరాబాద్ కు చెందిన 53 ఏళ్ల ఏలేటి విమల గత కొంతకాలంగా తీవ్రమైన నడుము నొప్పితో పాటు కుడి కాలికి వ్యాపించే నొప్పి, రెండు కాళ్లలో తిమ్మిర్లు, మొద్దుబారడం వంటి సమస్యలతో ఆమె బాధపడుతున్న క్లిష్ట పరిస్థితిలో హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతంగా అత్యాధునిక వెన్నెముక శస్త్రచికిత్స నిర్వహించారు. వెన్నెముకను స్థిరపరిచే ఈ అత్యాధునిక చికిత్స తర్వాత సదరు రోగి ఎటువంటి ఇబ్బంది లేకుండా, పూర్తి స్వతంత్రంగా మళ్లీ నడవగలుగుతున్నారు. కాలం చెల్లిన నమ్మకాలను పక్కనబెట్టి, సకాలంలో సరైన వైద్య నిర్ణయం తీసుకుంటే వెన్నెముక సమస్యల నుంచి సంపూర్ణ విముక్తి సాధ్యమని ఈ విజయగాథ నిరూపిస్తోంది.” ఈ సందర్భంగా యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ... బహుళ స్థాయిల్లో వెన్నెముక సమస్యలతో బాధపడుతున్న రోగులకు అత్యున్నత స్థాయి శస్త్రచికిత్స నైపుణ్యం, ఆధునిక ఇమేజింగ్ సదుపాయాలు, ప్రత్యేక పునరావాస సేవలు అవసరమని తెలిపారు. యశోద హాస్పిటల్ లో అత్యాధునిక న్యూరోసర్జరీ ఆపరేషన్ థియేటర్లు, న్యూరో మానిటరింగ్ వ్యవస్థలు, ఐసీయూ సదుపాయాలు, అనుభవజ్ఞులైన న్యూరో సర్జన్లు, పునరావాస నిపుణుల సమన్వయంతో క్లిష్టమైన వెన్నెముక వ్యాధులకు కూడా విజయవంతంగా చికిత్స అందిస్తున్నామని తెలిపారు. రోగుల నొప్పిని తగ్గించి, తిరిగి సాధారణ జీవితానికి చేరువ చేయడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకోసం, ఎ. వాసుకిరణ్ రెడ్డి -- 97057 71230 / 99499 98378 నెంబర్లను సంప్రదించగలరు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు పొందాలి

**మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన మేళా**

యాచారం, జూన్ 23 (ప్రజాజ్యోతి):





మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద విత్తన మేళా నిర్వహించారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళాలో ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు పాల్గొన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు పొందడమే విత్తన మేళా ప్రధాన ఉద్దేశం అన్నారు. నాణ్యమైన విత్తనాల ద్వారా మెరుగైన అధిక దిగుబడులను పొందాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్షాభావ పరిస్థితులలో దృష్టిలో ఉంచుకొని రైతులకు అందుబాటులో ఉండేలా ఈనెల 23 నుంచి 30 వరకు రైతులకు విత్తనాలను ఇవ్వనున్నట్లు చెప్పారు. వరి సన్న రకాలు, మొక్కజొన్న, జొన్న, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ వంటి ఎరువులను రైతులు కొనుగోలు చేయడానికి ప్రదర్శనకు ఉంచినట్లు చెప్పారు.విత్తన మేళాలో మార్కెట్ డైరెక్టర్ గులాం అక్బర్, పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఎంఏఓ రవినాథ్, ఏఈఓలు, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.

## కుంట్లూరు రోడ్డులో దృష్టి మరల్చి ఏటీఎం కార్డులతో డబ్బులు డ్రా చేస్తున్న నిందితుడి అరెస్టు.

**ఏటీఎం సెంటర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలంటూ డి ఐ సంతోష్ కుమార్ సూచన.**

అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 23(ప్రజాజ్యోతి)




అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని ఓ నిందితుడు మోసాలకు పాల్పడుతున్న సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ (డిఐ) సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఏటీఎం సెంటర్ కు వెళ్లి నగదు డ్రా చేసుకోవడానికి లేదా బ్యాలెన్స్ చెక్ చేసుకోవడానికి వెళ్లిన అమాయకుల ఏటీఎం కార్డులను దృష్టి మరల్చి కాజేసి అనంతరం ఆ ఏటీఎం కార్డుతో ఖాతాలో ఉన్న మొత్తం నగదును కాజేస్తూ నేరాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. సిడగం కుమార్(33) హైదరాబాదులోని ఫిలింనగర్ ప్రాంతంలో ఒక రెస్టారెంట్ లో పనిచేసే సమయంలో క్రికెట్ టెన్నిస్ కార్డు గేమ్స్ సంబంధించిన ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడ్డాడు. ఈ బెట్టింగ్ కారణంగా సుమారు పది లక్షల రూపాయలు నష్టపోయి అప్పుల్లో కూరుకు పోయాడు. ఆర్థిక ఇబ్బందులను తొలగించుకొని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశతో ఏటీఎం సెంటర్ కు వచ్చే కస్టమర్లను మోసగించే విధానాన్ని నేర్చుకున్నాడు. ఈ క్రమంలో కోరుకొండ జూబ్లీహిల్స్ పాలకొల్లు సింగరాయకొండ నల్లగొండ అబ్దుల్లాపూర్మెట్ వనస్థలిపురం పలు ప్రాంతాల్లో నేరాలకు పాల్పడినట్లుగా తమ విచారణలో వెల్లడించారన్నారు. మంగళవారం ఉదయం హయత్ నగర్ పరిధిలోని కుంట్లూరు రోడ్డుపై పోలీసులు గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఎస్బిఐ ఏటీఎం సమీపంలో అనుమానాస్పదంగా ఒక ద్విచక్ర వాహనంతో వ్యక్తి వేచి ఉండడాన్ని గమనించారు. పోలీసులకు ఆ వ్యక్తిపై అనుమానం రావడంతో అతడిని తనిఖీ చేయగా అతని వద్ద పలు ఏటీఎం కార్డులు లభించాయి. ఏటీఎం కార్డుల గురించి సరైన సమాచారం ఇవ్వకపోవడం, పరస్పరంగా విరుద్ధమైన సమాధానాలు ఇవ్వడంతో పోలీసుల అనుమానాలకు బలం చేకూరడంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించారు. దీంతో సదరు నిందితుడు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఏటీఎం సెంటర్లకు వచ్చే కస్టమర్లను దృష్టి మరల్చి నేరాలకు పాల్పడినట్లుగా అంగీకరించాడు. నిందితుడి నుండి 34 ఏటీఎం కార్డులు,హోండా యాక్టివా( ఏపీ 39 క్యూహెచ్ 3173 ) స్వాధీనం చేసుకున్నట్లు డి ఐ సంతోష్ కుమార్ తెలిపారు. నిందితుడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని, ఇలాంటి అనుమానాస్పద వ్యక్తులు ఎవరికైనా తారసపడితే అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# ట్రాఫిక్ విధులకు శిక్షణ పొందిన పోలీసు సిబ్బందితో సైబరాబాద్ సీపీ సమావేశం

**శేరిలింగంపల్లి,జూన్ 23 (ప్రజాజ్యోతి):**






సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విధుల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన 150 మంది గ్రేహౌండ్స్ పోలీసు సిబ్బందితో ఈరోజు సైబరాబాద్ సీపీ కార్యాలయం ఆడిటోరియంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం.రమేష్, ఐపీఎస్,సమావేశమయ్యారు. వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బందితో సీపీ మాట్లాడి, శిక్షణలో నేర్చుకున్న అంశాల గురించి తెలుసుకున్నారు. ట్రాఫిక్ విధులను సమర్థవంతంగా నిర్వహించడం,ప్రజలతో మర్యాదగా వ్యవహరించడం, ట్రాఫిక్ నియంత్రణలో పాటించాల్సిన విధానాలపై సూచనలు చేశారు.శిక్షణలో ట్రాఫిక్ నిర్వహణ, ట్రాఫిక్ ఇంజనీరింగ్, చట్టపరమైన అంశాలు వంటి విషయాలపై ఇండోర్, అవుట్‌డోర్ తరగతుల ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే హెల్మెట్ వినియోగం,లేన్ క్రమశిక్షణ, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.ట్రాఫిక్ విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించిన సీపీ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచాలని చెప్పారు.ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతి పోలీసు సిబ్బంది ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై చైతన్యం కల్పించాలని సూచించారు. ఐటీ కారిడార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, అక్కడ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ వర్షాకాలంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సేవాభావంతో, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలకు తక్షణ సహాయం అందించాలని,తద్వారా పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు.తమ ప్రవర్తన,పనితీరుతో పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఎస్‌బీ డీసీపీ సుధీంద్ర, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు,ట్రాఫిక్ అడ్మిన్ ఏడీసీపీ నరేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పరిగూడ రైతు వేదికలో విత్తన మేళా..

**విత్తన మేళాను ప్రారంభించిన పిఐసి చైర్మన్ పాండురంగారెడ్డి**
**రైతులకు అందుబాటులో మాన్యమైన విత్తనాలు ఎరువులు**

**ఇబ్రహీంపట్నం జూన్ 23 ప్రజాజ్యోతి:**



ఉప్పరిగూడ రైతు వేదికలో విత్తన మేళాను, పిఐసి చైర్మన్ పాండురంగారెడ్డి ప్రారంభించినారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, పిఎసిఎస్ ఉప్పరిగూడ రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళాకు ముఖ్యఅతిథిగా హాజరైన పిఐసి చైర్మన్ ఏదుళ్ల పాండురంగారెడ్డి ప్రారంభించారు. అనంతరం రైతులకు కొనుగోలు చేసిన విత్తనాలను అందజేశారు. ఈ యొక్క విత్తన మేళాలో వరి సన్న స్వల్పకాలిక రకాలయినటువంటి =చీ=-15048, తెలంగాణ సోనా, ఖచీవీ-1638, ఎమీ సోనా, అదేవిధంగా జొన్న, పప్పు దినుసులు, కూరగాయల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచారు. నానో యూరియా, నానో డీఏపీ వంటి ఎరువులను ప్రోత్సహించే ఉద్దేశంతో రైతు వేదికలో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పలు రకాల విత్తనాల పై రైతులకు అవగాహన కల్పించి అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతు వేదికలతో పాటు సొసైటీలో అందుబాటులో ఉన్నాయని, కాబట్టి రైతులందరూ వ్యవసాయ అధికారుల సలహా సూచనలు తీసుకొని మంచి దిగుబడి నిచ్చే రకాలను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని రైతులను కోరారు. మీ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న రైతులు స్వల్పకాలీక రకం ఖచీవీ1638, =చీ= 15048 వరి విత్తనాలు, నానో యూరియా, పచ్చ జొన్న (గ్రూప్ 2) విత్తనాలు, కూరగాయ విత్తనాలు కొనుగోలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్లు, ఇంచార్జి ఏడిఏ విద్యాదారి, ఏఈఓ శ్రవణ్, సృజన, హార్టికల్చర్ అధికారి నవీన, హెచ్ఈఓ నగేష్, విత్తన డీలర్లు, రైతులు మెట్టు అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నడికుడి శ్రీనివాస్, పండల శేఖర్, డోకురి లింగారెడ్డి, వెంకటేష్, మోహన్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

## హిమాయత్‌నగర్ 60 గజాల స్థలాల సమస్యపై ఉప ముఖ్యమంత్రిని కలిసిన ప్రజాప్రతినిధులు





**సర్వే నెం.151 భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ**
**గ్రామ ప్రజల వినతికి సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**మొయినాబాద్, జూన్ 23 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 151లో ఉన్న 60 గజాల స్థలాల సమస్యను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్ మాజీ సర్పంచ్ పల్లగొల్ల మల్లేష్ యాదవ్, 10వ వార్డు కౌన్సిలర్లు పల్లగొల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్, షాబాద్ కిషన్, బిళ్లపాటి కవిత ఎల్లేష్, మాజీ వార్డు సభ్యుడు వాజిర్ షాబాద్ దాస్ తదితరులు ఉప ముఖ్యమంత్రిని కలిసి సమస్యను వివరించారు. సర్వే నెంబర్ 151లోని 60 గజాల స్థలాలకు సంబంధించి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజాప్రతినిధులు వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు కూడా పాల్గొని తమ సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల విజ్ఞప్తిని శ్రద్ధగా విన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. ఆయన సానుకూలంగా స్పందించడంతో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. సమస్య త్వరితగతిన పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

## ఏండ్ల నాటి సమస్య పరిష్కారం..!

**సర్పంచ్ ని అభినందించిన కాలనీ వాసులు**

**నందిగామ, జూన్ 23(ప్రజాజ్యోతి):**

ఎన్నో ఏళ్ళ నాటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ అని అయ్యప్ప కాలనీ వాసులు అభినందించారు. నందిగామ మండల పరిధిలోని సీ.డీ తండా పంచాయతీలోని అయ్యప్ప కాలనీలో గత 25 ఏళ్ల నుండి రోడ్డుకు అడ్డంగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. అధికారులకు నాయకులకు ఎన్ని సార్లు ప్రియాది చేసిన ఎవ్వరు పట్టించుకోలేదు కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సర్పంచ్ గబ్రు చౌహాన్ రోడ్డులో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. కాలనీ వాసులు అందరూ సర్పంచ్ ని అభినందించారు.

## ఈస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇనిస్టిట్యూట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత -- విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడమే లక్ష్యం**

**బోయిన్ పల్లి జూన్ 23.(ప్రజా జ్యోతి):**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం ఈస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇనిస్టిట్యూట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, ల్యాబ్‌లను పరిశీలించి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు.కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, అధ్యాపకులు కళాశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కళాశాలకు బోర్‌వెల్ ఏర్పాటు చేయడం, ప్రహరీ గోడ ఎత్తు పెంపు, అంతర్గత రహదారుల నిర్మాణం, కళాశాల సుందరీకరణకు నిధుల కేటాయింపు వంటి అంశాలపై వినతిపత్రాన్ని అందజేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని, విద్యాసంస్థలకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదే స్ఫూర్తితో ఈ కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ దశలవారీగా కల్పిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులు కష్టపడి చదివి సాంకేతిక రంగంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, వారి భవిష్యత్తును బంగారుమయం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సర్-2026 జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందే..

**హైద్రాబాద్ :** సర్–2026 (ప్రత్యేక సమగ్రసవరణ(సర్)జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. ఏళ్లుగా ఓటేస్తున్నామంటే అలా కుదరదని స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా చేపట్టే ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా ఇలా చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి(డీఈవో), జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఈ నెల 25 నుంచి హైదరబాద్ మహానగరంలో ఓటరు పత్రాల పంపిణీ మొదలవుతుందని, జులై 24న ముగుస్తుందని తెలిపారు. నెలరోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలు నింపినవారి వివరాలతో మాత్రమే ముసాయిదా ఓటరు జాబితా తయారవుతుంది. ముసాయిదాలోని ఓట్లపై నెల రోజుల పాటు ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తామన్న ఆయన ఆయా ఓటర్లకు నోటీసులు ఇస్తామని చెప్పారు. ఓటరు తగు పత్రాలను అందజేస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు.

### గుర్తింపు కార్డుల అవసరం లేదు

అక్టోబరు 1, 2026న తుది ఓటరుజాబితా ముద్రిస్తామని, ముసాయిదా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను కూడా ప్రకటిస్తామన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ ఇంటికి వచ్చిన సమయానికి తాళం వేసి ఉంటే తలుపు, కిటికీల నుంచి పత్రాలను లోపలికి వేస్తారని పేర్కొన్నారు. వాటిలో వివరాలు నింపి సిద్ధంగా ఉంచుకోవాలన్న ఆయన మరో రోజు బీఎల్వో వచ్చి పత్రాలను తీసుకుంటారని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలతో ఎలాంటి గుర్తింపు కార్డులను ఇవ్వాల్సిన అవసరం లేదు.

### జాబితాలో పేరు లేకుంటే?

ఎన్యుమరేషన్ పత్రాన్ని అధికారులు ఇవ్వరు. వారు ఓటరుగా నమోదయ్యేందుకు ఎప్పటిలాగే ఫారం–6 నింపాల్సి ఉంటుంది. వారికి సర్–2026 సర్వేతో ఎటువంటి సంబంధం ఉండదు. ఇటీవల ఎన్నికల్లో ఓటు వేసిన నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి ఇల్లు మారిన ఓటర్లకు కూడా ఎన్యుమరేషన్ పత్రం ఇచ్చేది ఉండదు. ప్రస్తుత ఓటరు గుర్తింపు కార్డులోని అడ్రస్?లోనే సదరు వ్యక్తులు ఎన్యుమరేషన్ ఫారం అందుకోవాలి. ఆ చిరునామాతోనే వివరాలను నింపి ఇవ్వాలి. హైదరాబాద్ నగరంలో వివిధ రాష్ట్రాల ఓటర్లను దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఇంగ్లీష్?లో ముద్రించిన ఎన్యుమరేషన్ పత్రాన్ని పంపిణీ చేస్తున్నారు.

## ఘనంగా డా శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

**హఫీజ్ పేట్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కైతాపురం జితేందర్**

**శేరిలింగంపల్లి,జూన్ 23 (ప్రజాజ్యోతి):**




జాతీయవాది, జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు, డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా,హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మైత్రినగర్ కమాన్ వద్ద మరియు ఇంజనీర్ ఎంక్లేవ్ లో శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి , అనంతరం పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటడం జరిగింది,ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి ,

**రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.....**

ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు చెల్లవు!" అఖండ భారతావని నినాదాన్ని ఎలుగెత్తి చాటి, జమ్మూ కాశ్మీర్ పూర్తి విలీనం కోసం ప్రాణాలర్పించిన నిజమైన దేశభక్తుడు, జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ,ఆనాడు శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు కన్న కలలను, ఆయన చేసిన బలిదానాన్ని వృధా పోనివ్వకుండా,ప్రధాని నరేంద్ర మోదీ,ఆర్టికల్ 370ని రద్దు చేసి, కాశ్మీర్‌ను భారతదేశంలో శాశ్వతంగా అంతర్భాగం చేశారు, ముఖర్జీ ఆశయాలను నిజం చేసిన ప్రధాని మోదీ,12 సంవత్సరాల సుపరిపాలన,సంక్షేమం,అన్ని వర్గాలకు అనువుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ,వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం మరింతగా అభివృద్ధి చెందాలి అని అన్నారు,ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సజ్జ కోటేశ్వరరావు,దేవాల్ యాదవ్, రవి గౌడ్,శ్రీధర్ రావు,రమణయ్య , ఆళ్ల వరప్రసాద్,శ్రీశైలం కురుమ,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్,మారెళ్ల వెంకటేశ్వర్లు,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యదర్శి చుక్క శ్రీను,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు నవీన్,రామ్ రెడ్డి , మోహన్ ముదిరాజ్,శేఖర్ ముదిరాజ్,రామ్ మోహన్,విశాల్ యాదవ్, మల్లేష్ , నరసింహ,ఇతరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం: చిలుక మధుర ఉపేందర్ రెడ్డి.

**రంగారెడ్డి జూన్ 23 ( ప్రజా జ్యోతి)**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉమ్మడి ఆర్కేపురం డివిజన్ లోని శ్రీకృష్ణ నగర్ లోని వార్డు కార్యాలయము లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చీరలను అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఆడ బిడ్డకు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్నీ ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా మహిళలకు సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుందని అన్నారు. ఉచిత బస్సు, 10 లక్షల వరకు మహిళా సంఘాలకు రుణాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఆర్టీసీ బస్సులను వారి సొంతంగా నిర్వహించుకునేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి మహిళకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రేణుక, రమా దేవి, కవిత, జయమ్మ,మాధవి, సంతోష, శ్వేత , లావణ్య, ప్రమీల, స్వరూప,రజిత, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



**రంగారెడ్డి జూన్ 23 (ప్రజా జ్యోతి)**

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తపేట గ్రామంలో మంగళవారం లింగాల రాహుల్ గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో వందలాది మందికి దంతా, కంటి, ఈసీజీ, పలు రకాల రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో ప్రజలు పలు ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, చైతన్యపురి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్, కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల కిషోర్ గౌడ్, మల్లేశం, రమణ, తోట శ్రీనివాస్ యాదవ్, రవికేశవ నాయుడు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీబీ చేతిలో అవినీతి తిమింగళం

**హైదరాబాద్ :** తెలంగాణలో అవినీతి తిమింగలాల వేటను యాంటీ కరప్షన్ బ్యూరో మరింత ఉధృతం చేసింది. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారంతో నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. మల్లా రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఏసీబీ అధికారులు మంగళవారం ఉదయం ఏకకాలంలో మెరుపు దాడులు ప్రారంభించారు. మల్లా రెడ్డి అక్రమాస్తుల గుట్టు రట్టు చేసేందుకు ఏసీబీ ఏకంగా 11 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించింది. హైదరాబాద్‌లోని మాచ బొల్లారంలో ఉన్న ఆయన నివాసంతో పాటు నిజామాబాద్‌లోని ఆయన కార్యాలయం, నివాసాలపై అధికారులు విరుచుకుపడ్డారు. వీటితో పాటు మల్లా రెడ్డికి అత్యంత ఆప్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు, బినామీలుగా అనుమానిస్తున్న వారి ఇళ్లు, వ్యాపార సంస్థల్లోనూ

# తాండూర్ రూరల్ సిఐ,డీస్పీ కార్యాలయాలను తనిఖీ చేసిన ఎస్పీ



**తాండూరు జూన్ 23 ప్రజా జ్యోతి :-** గ్రామీణ ప్రాంతాలల్లోని గిరిజన తండాల ప్రజలతో సన్నిహిత సంబంధం పెంచుకునేలా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా వెల్లడించారు. మంగళవారం రోజు తాండూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం తనిఖీకి వచ్చిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా కు రూరల్ పోలీస్ లు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేసిన ఎస్పీ కేసులో నమోదు, వంటికి కిలకమైన ఫైళ్లను పరిశీలించిన ఎస్పీ పలు సూచనలు చేశారు. తాండూరు సబ్–డివిజన్ కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు,పలు కేసులకు సంబంధించిన ఫైళ్లు, పరిపాలనా పత్రాలు, స్టేషన్ వారీ రిజిస్టర్లు, ఇతర అధికారిక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించామని చెప్పారు. రికార్డులను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇదివరకు పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించి, దర్యాప్తులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ వార్షిక తనిఖీలలో భాగంగానే తాండూర్ రూరల్ సర్కిల్ కార్యాలయంతో పాటు తాండూర్ డీఎస్పీ కార్యాలయాలను తనిఖీ చేయడం జరిగిందని ఎస్పీ వివరించారు. స్టేషన్ ప్రాంగణంలో నీ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు పోలీసు అధికారులను అభినందించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది క్రమశిక్షణతో, చక్కటి టర్నౌట్‌తో విధులు నిర్వహిస్తున్నందుకు అభినందించారు. పోలీసు శాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణ కల్గి ఉండి ప్రజాసేవా దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడానికి అమలు చేస్తున్న వి.పి.ఓ (విలేజ్ పోలీస్ ఆఫీసర్) వ్యవస్థను మరింత ప్రభావవంతంగా రూపొందించనున్నట్లు ఎస్పీ ప్రకటించారు. గ్రామ స్థాయిలో సమాచార సేకరణ, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారం పోలీసులు –ప్రజల మధ్య సమన్వయాన్ని పెంపొందించడంలో వి.పి.ఓ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

అదేవిధంగా "సురక్ష మిత్ర" కార్యక్రమం ద్వారా ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళలు చిన్నారుల రక్షణపై మరింతగా నమ్మకాన్ని పెంచాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తతంగ ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలపై కార్యచరణా రూపొందించాలన్నారు.

నిత్యం ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీసుల సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, తాండూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐలు వినోద్, విఠల్ రెడ్డి ప్రశాంత్ వర్ధన్, విఠల్, ఏ ఎస్సైలు హెడ్ కానిస్టేబుల్స్,సిబ్బంది ఉన్నారు.

# కొడంగల్‌లో జరిగే ఎల్‌హెచ్‌పీఎస్ 30వ ఆవిర్భావ మహాసభను విజయవంతం చేయాలి

కుల్కచర్లలో 'చలో కొడంగల్' పోస్టర్ ఆవిష్కరణ

భారీ సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ పిలుపు



**పరిగి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) 30వ ఆవిర్భావ దినోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి రవీలాల్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధులుగా లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్.పి.ఎస్ ) రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, ప్రధనకార్యదర్శి గోవింద్ నాయక్ సూర్య నాయక్ జిల్లా అధ్యక్షులు పాల్గొని 'చలో కొడంగల్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ, జూలై 1న కొడంగల్‌లోని బంజారా భవనంలో నిర్వహించే 30వ ఆవిర్భావ దినోత్సవ మహాసభకు లంబాడీ జాతికి చెందిన ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. "మా తండాల్లో మా రాజ్యం –– మేమెంత మందిమో మాకు అంత వాటా" అనే నినాదంతో జాతి హక్కులు, ఆత్మగౌరవం, రాజ్యాధికార సాధన కోసం ఎల్‌హెచ్‌పీఎస్ 29 ఏళ్లుగా పోరాటం సాగిస్తోందని తెలిపారు. ఉద్యమ ఫలితంగా వేలాది తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు కావడం, లంబాడీ జాతి సమస్యలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో చర్చకు రావడం, రిజర్వేషన్ల పెంపు వంటి విజయాలు సాధించామని పేర్కొన్నారు. ఎస్టీల సాగులో ఉన్న లావణి, సీలింగ్, పోడు భూములకు పూర్తి హక్కులతో పట్టాలు ఇవ్వడం, ఎస్టీ రిజర్వేషన్లను 14 శాతానికి పెంచడం, గోర్బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చడం వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం మహాసభ వేదికగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గణేష్ నాయక్, గోపాల్ నాయక్, రమేశ్ నాయక్, శ్రీనివాస్ నాయక్, అంకుష్ నాయక్, అమూల్ నాయక్, దశరాత్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం.



**కోటపల్లి జూన్ 23(ప్రజా జ్యోతి):** మంగళవారం రోజున కోటపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎస్సై శైలజ సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక ఎస్సై మాట్లాడుతూ పలు విషయాలు తెలిపారు, కోటపల్లి మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి 2ఖ వాక్ నిర్వహించాము ఈ 2ఖ వాక్‌లో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రధాన చౌరస్తా వద్ద విద్యార్థులు , స్థానిక ప్రజలతో కలిసి "మానవ హారం" ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, ఆరోగ్యంపై , సమాజంపై వాటి ప్రభావాల గురించి అవగాహన కల్పించాము. అలాగే ఈగిల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908 గురించి విస్తృతంగా ప్రచారం చేసి, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఆ నంబర్‌కు తెలియజేయాలని ప్రజలకు సూచించామనీ స్థానిక ఎస్సై శైలజ తెలిపారు.

# తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి తరలింపు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

-దళిత ప్రజా సంఘాల డిమాండ్



**తాండూరు జూన్ 23 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని మాతాశిశు ఆసుపత్రిని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డి ఎస్ హెచ్ )నుండి డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డి యం ఈ )పరిధిలోకి మార్చడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని సీఐటీయూ, కేవీపీస్, వ్యవసాయ కార్మిక సంఘం, టి ఎస్ యం హెచ్ పి ఎస్ సంఘాల నాయకులు ప్రభుత్వ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 1999 సంవత్సరంలో జిల్లా ఆసుపత్రిని ప్రారంభించిన నాటినుండి ప్రజలకు వైద్యసేవలందిస్తున్న ఆసుపత్రి ని మార్చాలనే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్,కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, టి ఎస్ ఎం హెచ్ పి ఎస్ తాండూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సాదిక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, నర్సులు ఇతర వైద్య సిబ్బందిని ఎటువంటి ఇబ్బందికి గురి చేసే నిర్ణయం తీసుకున్న ఊరుకునేది లేదని హెచ్చరించారు. కోడంగల్ మెడికల్ కళాశాల అవసరమైన సిబ్బంది కోసం తాండూరులోని సిబ్బందిని బదిలీ చేయడం కంటే, కోడంగల్ వైద్య కళాశాల కోసం ప్రభుత్వం అదనంగా కొత్త సిబ్బందిని నియమించాలన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, ఆసుపత్రిని యథాతథ స్థితిలో కొనసాగు ఏ విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఒకవేళ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా, సిబ్బందిని బదిలీ చేసే ప్రయత్నం చేస్తే, స్థానిక ప్రజలు,ప్రజా సంఘాల నాయకులతో కలిసి రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.తాండూరు ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఆసుపత్రుల నిర్వహణలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రాజు బాలప్ప, వెంకటప్ప, రాములు, తదితరులు ఉన్నారు.

# అనంత రెడ్డి కాలనీలో తీరిన లోవోల్టేజ్ సమస్య



**పరిగి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని అనంత రెడ్డి కాలనీలో కొన్ని రోజులుగా ఉన్న లోవోల్టేజ్ సమస్య పరిష్కారమైంది. కాలనీవాసుల ఫిర్యాదుతో స్పందించిన విద్యుత్ అధికారులు అక్కడ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. మంగళవారం పరిగి ఏఈ హరికృష్ణ దీనిని ప్రారంభించారు. సమస్యను వేగంగా పరిష్కరించినందుకు ఏఈ హరికృష్ణ, లైన్మెన్ జలీల్ ఖాన్, ఫోర్మన్ కరీం, లైన్ ఇన్స్పెక్టర్ సామద్, గణేష్ నాయక్, విద్యుత్ సిబ్బందికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# కోటపల్లి మండలంలో ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమం.





**కోటపల్లి జూన్ 24(ప్రజా జ్యోతి):** ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా కోటపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారంరోజున ఉదయం 10:00 గంటలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోటపల్లి మండల తహసీల్దార్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు ఓటరు నమోదు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి, ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా సహకరించాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి చంద్రప్ప మాట్లాడుతూ, పాఠశాలల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి, వారు తమ కుటుంబ సభ్యులకు ఈ సమాచారాన్ని చేరవేయాలని తెలిపారు. ఈ సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్లు మరియు పాఠశాల సిబ్బంది మోహన్, యాదవ రెడ్డి, ఫాతిమా బేగం, శ్రీనివాస్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దోపిడి ?

-మొదటిపేజీ తరువాయి



వద్ద నిలువ చేస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఇసుక పర్మిషన్ ఎవరి ద్వారా జారీ అవుతున్నాయి వాటి వినియోగంపై ఎలాంటి పర్యవేక్షణ జరుగుతుందని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇసుక చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా నిలువలు లేదా దుర్వినియోగము జరుగుతున్నట్లయితే సంబంధిత అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు అలాగే జారీ చేసిన ప్రతి పర్మిషన్ కు సంబంధించిన ఇసుక నిజంగా లబ్ధిదారుల ఇంటి నిర్మాణ స్థలానికి చేరిందా లేదా అన్న విషయాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుతున్నారు. ట్రాక్టర్ల యజమానులు వారి ఇష్టానుసారంగా ఇసుక పర్మిషన్ ఒకచోట డంపింగ్లు మరోచోట చేయడం జరుగుతుందని ప్రజల ఆరోపిస్తున్నారు.ఇట్టి విషయంపై తహశీల్దార్ కి వివరణ అడగగా ఇందిరమ్మ ఇళ్ల ఇసుక కు సంబంధించింది గ్రామ కార్యదర్శి ఇంటి నిర్మాణం స్టేజిని బట్టి పర్మిషన్లు ఇవ్వాలని దాని ప్రకారంగా హౌసింగ్ ఏఈ పర్యవేక్షణ చేసి మా పరిధిలకు వస్తే అప్పటికి మేము ఇసుకకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఎంపీడీవో కు ఇందిరమ్మ ఇళ్ల ఇసుక పర్మిషన్ గురించి వివరణ అడగగా గ్రామ కార్యదర్శి గ్రామంలో ఏ లబ్ధిదారునికి ఎన్ని ట్రాక్టర్లు ఇసుక కావాలి అని అక్కడున్న ఇంటి నిర్మాణాన్ని బట్టి వారు ఇసుకకు సంబంధించిన లాగిన్ అవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల ఇసుక పర్మిషన్ విషయంలో అక్రమాలు జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీలార్ తెలిపారు.

# ఇసుక వేలంలో భారీ అక్రమాలు..!

## కాంట్రాక్టర్లతో కుమ్మక్కైన ఆర్ఐపై చర్యలు ఎప్పుడు..?



**యాలాల (జూన్ 23) ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్వాధీనం చేసుకున్న ఇసుకను వేలం వేసే ప్రక్రియలో భారీ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్), వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పత్రికల్లో బహిరంగ ప్రకటన ఇవ్వకుండా రహస్యంగా వేలం నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని విమర్శించారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు. బుగ్గప్ప మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా అక్రమంగా తరలించి పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకుని యాలాల పోలీస్ స్టేషన్‌లో నిల్వ ఉంచారని తెలిపారు. సుమారు 120 ట్రిప్పుల ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారం బహిరంగ వేలం ద్వారా విక్రయించాల్సి ఉండగా, కొందరు కాంట్రాక్టర్లకు అనుకూలంగా రహస్యంగా వేలం నిర్వహించడం వెనుక భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు.మండల తహసీల్దార్ కార్యాలయంలో ఇతర అధికారుల అనుమతులు లేకుండానే ఆర్ఐ చరణ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆయన చర్యల వల్ల ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన లక్షల రూపాయల ఆదాయం కోల్పోయిందని పేర్కొన్నారు. భూ సమస్యలు, ఎర్రమట్టి అక్రమాల విషయంలో ఇప్పటికే అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్ఐ రైతుల సమస్యలను పరిష్కరించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇసుక వేలం అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆర్ఐ చరణ్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు మహేందర్, కృష్ణ, కోకట్ బాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఫోన్‌లో నంబర్ సేవ్ చేయకుండానే వాట్సాప్‌లో మెసేజ్ పంపవచ్చు.. ఎట్లనో తెలుసా..!




మెసేజింగ్ సోషల్ మీడియా యాప్ వాట్సాప్ గురించి తెలియని వాళ్లు చాలా తక్కువ. స్మార్ట్ ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరు వాట్సాప్‌ను వినియోగిస్తారు. ఈ యాప్‌లో ఫోటోలు, వీడియోలతోపాటు కాల్స్ చేసుకొనే వెసులుబాటు కూడా ఉంటుంది. అందుకే ఎక్కువగా వాట్సాప్‌ను ఉపయోగిస్తారు. ఈ వాట్సాప్ ఎప్పటికప్పుడు వినూత్న అప్‌డేట్స్‌తో ముందుకు వస్తుంది. సాధారణంగా అయితే మన కాంటాక్ట్స్ లిస్టులో లేని వ్యక్తికి వాట్సప్‌లో ఏదైనా పంపాలంటే ముందుగా అతని నెంబర్ సేవ్ చేసుకోవాలి. కానీ ఇప్పుడు ఆ అవసరం లేదు. నంబర్ సేవ్ చెయ్యకుండానే కొత్త వాళ్లకు మెసేజ్ పంపవచ్చు. వాట్సప్ సర్చ్ బార్ ఫీచర్ (ఙ్ఞూరాజూజా ఒమ్మితీఎక్ట్ర ఝితీ టమ్ఫ్‌బతీవ) అందుబాటులోకి రావడంతో నంబర్ సేవ్ చేయాల్సిన అవసరం తప్పింది. ఆ ఫీచర్‌ను యాక్టివేట్ చేసుకుంటే నంబర్ సేవ్ చేయకుండానే మెసేజ్ పంపవచ్చు. అదెట్లనో ఇప్పుడు తెలుసుకుందాం..

సేవ్ చేయని నెంబర్‌కు మెసేజ్ పంపడం ఇలా..

ముందుగా మన మొబైల్ ఫోన్‌లోని వాట్సాప్ యాప్‌ను ఓపెన్ చేయాలి.

ఐఫోన్ యూజర్లైతే వాట్సాప్ యాప్ పైభాగంలో ప్లస్ ఐకాన్ ఉంటుంది. ఆండ్రాయిడ్ యూజర్లైతే కింద ప్లస్ ఐకాన్ ఉంటుంది. ఆ ఐకాన్‌పై క్లిక్ చేయాలి.

ఆ తర్వాత సెర్చ్ కాంటాక్ట్‌పై క్లిక్ చేసి మెసేజ్ పంపదల్చుకున్న నంబర్‌ను కాపీ చేసి అక్కడ పేస్ట్ చేయాలి.

ఆ నెంబర్‌కు వాట్సాప్ అకౌంట్ ఉంటే చాట్ ఆప్షన్ కనిపిస్తుంది. ఇక ఆ నంబర్‌తో వాట్సాప్ మెసేజ్ చెయ్యవచ్చు.

ఇవేగాక వాట్సాప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్స్‌తో కస్టమర్లను ఆకట్టుకుంటుంది.

## స్టాక్ మార్కెట్లు భారీ పతనం.. సెన్సెక్స్ 893 పాయింట్లు లాస్



భారతీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీగా పతనమయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 893 పాయింట్లు, నిఫ్టీ 278 పాయింట్లు నష్టపోయాయి. ఉదయం ట్రేడింగ్ 57 పాయింట్ల నష్టంతో 77,061 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ కూడా 31 పాయింట్ల నష్టంతోనే ప్రారంభమైంది. ఉదయం నుంచి కొనసాగిన లాస్ ట్రెండ్ ట్రేడింగ్ ముగిసే వరకు కొనసాగింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 893.39 పాయింట్లు (1.16 శాతం) నష్టపోయి 76,200.68 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 278.80 పాయింట్లు (1.16%) కోల్పోయి 23,824.10 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 94.74 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77.49 డాలర్ల వద్ద కొనసాగింది. ఔన్స్ బంగారం ధర 4130 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బీఎస్ఈ సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్, మారుతీ సుజుకి షేర్లు లాభాలు పొందగా, ఐటీ స్టాక్స్ తీవ్రంగా నష్టపోయాయి. ఇన్ఫోసిస్ షేర్లు 3.36 శాతం, టీసీఎస్ 3.16 శాతం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 1.79 శాతం, టెక్ మహీంద్రా 1.31 శాతం నష్టపోయాయి. అలాగే, బీఈఎల్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ కూడా భారీగా నష్టపోయాయి. మెటల్ స్టాక్స్ కూడా నష్టాల్లోనే కొనసాగాయి. ఫార్మా షేర్లు మాత్రం స్వల్పంగా లాభాలు పొందాయి. ఇండియాతోపాటు జపాన్, ఇతర ఆసియా మార్కెట్లు, అంతర్జాతీయా మార్కెట్లు కూడా మంగళవారం నష్టాల్లోనే ముగిశాయి.

# దేశంలో 109 కోట్లు దాటిన ఇంటర్నెట్ యూజర్స్
## ట్రాయ్ తాజా నివేదికలో వెల్లడి



భారత టెలికామ్ రంగం అప్రతిహత వృద్ధిని కొనసాగిస్తోంది. దేశంలో ఇంటర్నెట్, టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు టెలికామ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) తన తాజా నివేదికలో వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం.. 2026 మార్చి నాటికి దేశంలో మొత్తం ఇంటర్నెట్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 109.27 కోట్లకు చేరింది. 2025 డిసెంబర్ చివరి నాటికి ఈ సంఖ్య 102.86 కోట్లుగా ఉండగా.. కేవలం మూడు నెలల్లోనే 6.24 శాతం వృద్ధి నమోదైంది. ట్రాయ్ నివేదిక ప్రకారం.. మొత్తం ఇంటర్నెట్ వినియోగదారులలో 104.62 కోట్ల మంది వైర్‌లెస్ ద్వారా, 4.65 కోట్ల మంది వైర్డ్ కనెక్షన్ల ద్వారా ఇంటర్నెట్ సేవలు పొందుతున్నారు. వీరిలో బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల సంఖ్య 106.58 కోట్లుగా ఉండగా.. న్యారోబ్యాండ్ (56 కేబీపీఎస్ కంటే తక్కువ వేగం) సబ్‌స్క్రైబర్లు 2.69 కోట్లుగా ఉన్నారు. త్రైమాసిక ప్రాతిపదికన బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల బేస్ 5.81 శాతం పెరగడం విశేషం. ఇంటర్నెట్‌తోపాటు మొత్తం టెలిఫోన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య కూడా 133.05 కోట్లకు పెరిగింది. దాంతో దేశవ్యాప్తంగా టెలి-డెన్సిటీ (ప్రతి 100 మందికి ఉన్న ఫోన్ కనెక్షన్లు) గత త్రైమాసికంలోని 91.74 శాతం నుంచి 93.26 శాతానికి మెరుగుపడింది. వైర్‌లైన్ టెలిడెన్సిటీ సైతం 3.33 శాతం నుంచి 3.38 శాతానికి పెరిగింది. వినియోగదారుల నుంచి వచ్చే సగటు నెలవారీ ఆదాయం కూడా టెలికామ్ సంస్థలకు సానుకూలంగా ఉంది. వైర్‌లెస్ సేవలకు సంబంధించి ఏఆర్‌పీయూ 0.76 శాతం పెరిగి రూ.196.04కి చేరింది. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఇది 7.15 శాతం పెరుగుదల. అదేవిధంగా వినియోగ సమయం కూడా స్వల్పంగా పెరిగి నెలకు సగటున 1,017 నిమిషాలకు చేరింది. టెలికామ్ రంగం వృద్ధి ప్రభుత్వ ఆదాయానికి కూడా ఊతమిచ్చింది. 2026 మార్చితో ముగిసిన త్రైమాసికంలో టెలికామ్ కంపెనీల నుంచి లైసెన్స్ ఫీజు రూపంలో ప్రభుత్వానికి రూ.6,936 కోట్ల ఆదాయం లభించింది. అంతకుముందు త్రైమాసికంలో ఇది రూ.6,733 కోట్లుగా ఉంది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అనుమతి పొందిన 917 ప్రైవేట్ శాటిలైట్ టీవీ ఛానెళ్లు దేశంలో కార్యకలాపాలు సాగిస్తున్నాయని కూడా ట్రాయ్ తన నివేదికలో పేర్కొన్నది.

## బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.41 లక్షల కోట్ల నగదు విడుదల చేసిన ఆర్బీఐ




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవాళ బ్యాంకింగ్ వ్యవస్థ లోకి భారీగా నగదును విడుదల చేసింది. ఏడు రోజుల వీఆర్‌ఆర్ వేలం ద్వారా రూ.1.41 లక్షల కోట్ల తాత్కాలిక నిధులను విడుదల చేసింది. జీఎస్టీ చెల్లింపుల కారణంగా వ్యవస్థలో ఏర్పడిన నగదు కొరతను అధిగమించేందుకు ఆర్‌బీఐ ఈ చర్యలు చేపట్టింది. ఇటీవలి జీఎస్టీ చెల్లింపుల వలన బ్యాంకుల నుంచి పెద్ద మొత్తంలో నగదు బయటకు వెళ్లింది. దాంతో బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యత ఒక్కసారిగా పడిపోయింది. జూన్ 21న రూ.30,685 కోట్ల మిగులుతో ఉన్న వ్యవస్థ జూన్ 22 నాటికి రూ.19,971 కోట్ల లోటుకు చేరుకుంది. ఈ పరిణామంతో స్వల్పకాలిక మనీ మార్కెట్ వడ్డీ రేట్లపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. సగటు కాల్ మనీ రేటు 5.43 శాతానికి చేరింది. ఇది ఆర్‌బీఐ రెపో రేటు కన్నా 0.18 శాతం ఎక్కువ. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఆర్‌బీఐ, వ్యవస్థలో తగినంత నగదు ఉండేలా చర్యలు తీసుకుంది. 5.26 శాతం కటాఫ్ రేటుతో బ్యాంకులకు నిధులను అందించింది. ఇలాంటి సమయాల్లో ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోతే నిధుల సమీకరణ వ్యయం పెరిగి, ఆర్థిక వ్యవస్థలో రుణ ప్రవాహానికి ఆటంకం కలుగుతుంది. ఇది ఆర్థిక మందగమనానికి దారితీసే ప్రమాదం ఉంది. ఆర్‌బీఐ సాధారణంగా పన్ను చెల్లింపులు, ముందస్తు పన్ను చెల్లింపులు లేదా ఇతర కాలానుగుణ రుణ డిమాండ్ వంటి కారణాలవల్ల ఏర్పడే స్వల్పకాలిక నగదు లోటును సరిచేయడానికి వివిధ ద్రవ్య విధాన సాధనాలను ఉపయోగిస్తుంది. తాత్కాలిక నగదు అవసరాల కోసం వీఆర్‌ఆర్ వేలాలను నిర్వహిస్తుంది. దీనికింద బ్యాంకులు తమవద్ద ఉన్న ప్రభుత్వ సెక్యూరిటీలను ఆర్‌బీఐ వద్ద తాకట్టు పెట్టి నిధులు పొందుతాయి. ఇక దీర్ఘకాలిక ద్రవ్య లభ్యత కోసం ఆర్‌బీఐ సెకండరీ మార్కెట్ నుంచి ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయడం లేదా డాలర్-రూపాయి స్వాప్ వేలాలను నిర్వహించడం వంటి చర్యలు చేపడుతుంది. తాజా చర్యతో బ్యాంకింగ్ వ్యవస్థలో స్వల్పకాలిక నిధుల ఒత్తిడి తగ్గి, ఆర్థిక కార్యకలాపాలు సజావుగా సాగేందుకు మార్గం సుగమమైంది.

# మరో టీ20 లీగ్ సంబరం..
# టీమిండియా స్టార్లు రెడీ!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రవేశపెట్టిన తర్వాత భారత్‌లో టీ20 ఫార్మాట్‌కు ఆదరణ మరింతగా పెరిగింది. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాలు స్థానికంగా టీ20 లీగ్‌లు నిర్వహిస్తూ దేశీ ఆటగాళ్లకు చక్కటి వేదిక కల్పిస్తున్నాయి. ఇప్పటికే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, బెంగాల్ టీ20 లీగ్‌లు నిర్వహిస్తుండగా.. ఇటీవలే తెలంగాణ కూడా ఈ జాబితాలోకి చేరింది.

**మరో టీ20 లీగ్ సంబరం**

టీజీ20 పేరిట హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. జూన్ 21న మొదలైన ఈ లీగ్ జూలై 12న ఫైనల్‌తో ముగియనుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (ఞూా) షెడ్యూల్ విడుదలైంది. డీపీఎల్ మూడో ఎడిషన్‌ను జూలై 31 నుంచి ఆగష్టు 30 మధ్య నిర్వహించనున్నట్లు ఢిల్లీ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ మంగళవారం వెల్లడించింది. ఈసారి కూడా టీమిండియా స్టార్లు ఈ లీగ్‌లో సందడి చేసేందుకు సిద్ధమయ్యారు.

**టీమిండియా స్టార్లు సిద్ధం**

భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్‌తో పాటు.. హర్షిత్ రాణా డీపీఎల్‌లో భాగం కానున్నాడు. వీరితో పాటు టీమిండియా వెటరన్ పేసర్లు ఇషాంత్ శర్మ, నవదీప్ సైనీ కూడా లీగ్ ఆడనున్నారు. ఇక ఐపీఎల్ స్టార్లు నితీశ్ రాణా, ఆయుశ్ బదోని, ప్రియాన్ష్ ఆర్య, సూయశ్ శర్మ, దిగ్వేశ్ రాఠీ, ప్రిన్స్ యాదవ్, యశ్ ధుల్, అనూజ్ రావత్, సిమర్జీత్ సింగ్, హిమ్మత్ సింగ్, హృతిక్ షోకీన్, సార్థక్ రంజన్ తదితరులు డీపీఎల్ బరిలో దిగనున్నారు. అనుభవజ్ఞులైన, యువ ప్లేయర్లతో సమతూకం చేసుకుంటూ ఫ్రాంచైజీలు తమ జట్లను తయారుచేసుకున్నాయి.

**మహిళల లీగ్ కూడా..**

ఇక మహిళల డీపీఎల్‌ను ఈసారీ ఆటంకాలు లేకుండా కొనసాగించనున్నారు. శ్వేతా సెహ్రావత్, ప్రియా పునియా, సోని యాదవ్, ఆయుశి సోని తదితరులు ఇందులో భాగం కానున్నారు. వీరితో పాటు రైజింగ్ స్టార్లు తనీషా సింగ్, నజ్మా, మోనికా, పూర్వా సివాచ్ కూడా లీగ్లో ఆడనున్నారు.

కాగా పురుషుల డీపీఎల్‌లో గతేడాది.. నితీశ్ రాణా సారథ్యంలో వెస్ట్ ఢిల్లీ లయన్స్ విజేతగా నిలిచింది. మహిళల విభాగంలో శ్వేతా సెహ్రావత్ కెప్టెన్సీలో సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ చాంపియన్‌గా అవతరించింది.

**డీపీఎల్-2026లో పాల్గొనే పురుష జట్లు**

సెంట్రల్ ఢిల్లీ కింగ్స్, ఈస్ట్ ఢిల్లీ రైడర్స్, న్యూ ఢిల్లీ టైగర్స్, నార్త్ ఢిల్లీ స్ట్రైకర్స్, ఔటర్ ఢిల్లీ వారియర్స్, పురానీ ఢిల్లీ 6, సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్, వెస్ట్ ఢిల్లీ లయన్స్.

**మహిళల జట్లు**

సెంట్రల్ కింగ్స్ వుమెన్, ఈస్ట్ ఢిల్లీ రైడర్స్ వుమెన్, సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ వుమెన్, నార్త్ ఢిల్లీ స్ట్రైకర్స్ వుమెన్.

## పదిహేనేళ్లు మాతోనే ఉంటాడు!.. రెండేళ్లకే వదిలేశారుగా



ఊహాగానాలే నిజమయ్యాయి. లక్నో సూపర్ జెయింట్స్ తమ కెప్టెన్ రిషభ్ పంత్‌ను వదులుకుంది. ఈ వికెట్ కీపర్ బ్యాటర్‌ను ఢిల్లీ క్యాపిటల్స్‌కి ట్రేడ్ చేసి బదులుగా.. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను జట్టులోకి తీసుకుంది. కాగా ఐపీఎల్-2025 మెగా వేలంలో భాగంగా లక్నో పంత్ కోసం ఇతర ఫ్రాంచైజీలతో పోటీపడ్డ సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎక్కడా తగ్గకుండా ధరను పెంచుకుంటూ పోయిన లక్నో.. ఏకంగా రూ. 27 కోట్లకు పంత్‌ను సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్లేయర్‌గా అతడు నిలిచాడు. ఇక పంత్‌ను తమ జట్టు కెప్టెన్‌గా నియమించిన లక్నోకు రెండు సీజన్లలో తీవ్రమైన నిరాశే మిగిలింది. గతేడాది పంత్ కెప్టెన్సీలో పద్నాలుగు ఆరు మ్యాచ్‌లే గెలిచిన లక్నో.. ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. వ్యక్తిగతంగా పంత్ 14 మ్యాచ్‌లలో కలిపి కేవలం 269 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇక ఈ ఏడాది 13 ఇన్నింగ్స్‌లో కలిపి కేవలం 312 పరుగులు చేసిన పంత్... జట్టును అట్టడుగున పదో స్థానంలో నిలిపాడు. అతడి సారథ్యంలో లక్నో పద్నాలుగింట కేవలం నాలుగు మ్యాచ్‌లే గెలిచి చెత్త ప్రదర్శన నమోదు చేశాడు. ఈ నేపథ్యంలో పంత్‌ను రూ. 15 కోట్లకు లక్నో ట్రేడ్ చేసింది. ఈ నేపథ్యంలో లక్నో జట్టు యజమాని సంజీవ్ గోయెంకా గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. "పంత్ లక్నోకు దాదాపు పదిహేనేళ్ల పాటు ఆడతాడు. ఈ ప్రయాణంలో కనీసం నాలుగు నుంచి ఆరు ఐపీఎల్ టైటిళ్లు సాధిస్తాడు. ముంబై, చెన్నై జట్లను విజయవంతమైన జట్లుగా ప్రజలు చూస్తారు. మహీ (ధోని), రోహిత్ శర్మ ఈ రెండు జట్లను ఉన్నత శిఖరాలకు చేర్చారు. పదేళ్ల తర్వాత మహీ, రోహిత్ తర్వాత రిషభ్ పేరునే అందరూ చెప్తారు. నా మాటలు రాసిపెట్టుకోండి" అంటూ సంజీవ్ గోయెంకా పంత్‌ను ఆకాశానికెత్తాడు.

# స్పోర్ట్స్

## టెస్టు కెప్టెన్సీకి టైమొచ్చింది.. స్వదేశంలో ఎంగరవాకు తొలి పరీక్ష..!



జింబాబ్వేకు వన్డేల్లో సారథ్యం వహిస్తున్న రిచర్డ్ ఎంగరవా టెస్టుల్లోనూ జట్టును నడిపించనున్నాడు. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో ఏకైక టెస్టుకోసం స్క్వాడ్‌ను ప్రకటించిన సెలెక్టర్లు ఎంగరవాను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. సుదీర్ఘ ఫార్మాట్‌లో అతడికిదే తొలి పరీక్ష. స్వదేశంలో జూన్ 28న మొదలయ్యే ఈ మ్యాచ్‌తో జట్టును గెలుపు దిశగా నడిపించేందుకు సిద్ధమవుతున్నాడీ పొడగరి పేసర్. ఏకైక టెస్టుకోసం ఎంపిక చేసిన 15మంది బృందంలో స్టార్ ఆల్‌రౌండర్ సికిందర్ రజాకు చోటు దక్కలేదు. ఇంగ్లండ్ వేదికగా జరిగే కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడేందుకు రజా కట్టుబడి ఉండడంతో అతడిని పక్కన పెట్టేశారు. నిరుడు ఏప్రిల్ -- మే నెలలో జింబాబ్వే, బంగ్లాదేశ్ రెండు టెస్ట్‌ల్లో తలపడ్డాయి. తొలి మ్యాచ్‌లో జింబాబ్వే మూడు వికెట్ల విజయం సాధించింది. కానీ, రెండో మ్యాచ్‌లో గెలుపొందిన బంగ్లా సిరీస్‌ను సమం చేసి పరువు కాపాడుకుంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఇరుజట్లు ఏకైక టెస్టులో విజయంపై కన్నేశాయి. జూన్ 28న హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో మ్యాచ్ జరుగనుంది. జింబాబ్వే స్క్వాడ్ : రిచర్డ్ ఎంగరవా(కెప్టెన్), బ్రియాన్ బెన్నెట్, తనకా చివంగా, గ్రేమీ క్రెమర్, క్రేగ్ ఎర్విన్, బ్రాడ్ ఎవాన్స్, ఇన్నోసెంట్ కైయా, రాయ్ కైయా, వెస్లీ మధెవెరె, తడివనషె మరుమని, బ్లెస్సింగ్ ముజరబని, న్యూమాన్ న్యామ్‌హురి, బ్రెండన్ టేలర్, తఫద్జ్వ త్సిగా.




# ‘స్టూడెంట్’గా మేఘాంశ్ శ్రీహరి.. ఫస్ట్ లుక్ వైరల్

రాజ్‌దూత్, కోతి కొమ్మచ్చి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు దివంగత నటుడు, రియల్ స్టార్ శ్రీహరి కుమారుడు మేఘాంశ్ శ్రీహరి. లాంగ్ గ్యాప్ తర్వాత కొత్త సినిమాతో అప్‌డేట్‌తో హాయ్ చెప్పాడు. మేఘాంశ్ శ్రీహరి హీరోగా నటిస్తోన్న చిత్రం స్టూడెంట్ బాలు తత్వమసి డైరెక్ట్ చేస్తున్నఈ మూవీ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మేఘాంశ్ శ్రీహరి డ్రాయింగ్ లుక్ కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో పేపర్‌పై కొన్ని కొటేషన్లను గమనించవచ్చు. ధైర్యం కలిగిన ఒక్క వ్యక్తి మెజారిటీ అవుతాడు.. మెంటల్ మాస్ తుఫాన్ రాబోతుందంటూ రిలీజ్ చేసిన లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమా హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# రూ. 50 కోట్ల క్లబ్బులోకి ‘మా ఇంటి బంగారం’



బాక్సాఫీస్ వద్ద ‘మా ఇంటి బంగారం’ రికార్డులు సృష్టిస్తోంది. దాదాపు మూడేళ్ల గ్యాప్ తర్వాత సమంత నటించిన చిత్రమిది. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సమంత భర్త రాజ్ నిడిమోరు కథ, కథనం అందించడంతో పాటు నిర్మాతగానూ వ్యవహరించాడు. భారీ అంచనాలతో ఈ నెల 19న విడుదలైన ఈ మూవీ తొలి రోజు మిక్స్‌డ్ టాక్ సంపాదించుకుంది. రెండో రోజు నుంచి నెమ్మదిగా పుంజుకొని వీకెండ్‌లో భారీ కలెక్షన్స్ రాబట్టింది. ఫ్యామిలీ ఆడియన్స్, ముఖ్యంగా మహిళలు ఈ చిత్రంపై ఆసక్తిని కనబరుస్తున్నారు. తొలి రోజు ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ. 13 కోట్లకు పైగా వసూలు చేసింది. ఇక కేవలం నాలుగు రోజుల్లోనే హాఫ్ సెంచరీ(రూ.50 కోట్లు) కొట్టి రికార్డు క్రియేట్ చేసింది. నాలుగు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా రూ. 50 కోట్ల వసూలు వచ్చినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇక ఈ చిత్రానికి రూ. 30 కోట్ల బడ్జెట్ అయినట్లు సమచారం. ఇప్పటికే ఓటీటీ, శాటిలైట్స్, ఆడియో రైట్స్ రూపంలో రూ. 35 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక థియేటర్స్‌లోనూ భారీ కలెక్షన్స్ రాబడుతోంది. మొత్తంగా గ్యాప్ తీసుకొని వచ్చిన సమంతకు ‘మా ఇంటి బంగారం’తో భారీ బ్లాక్ బస్టర్ దక్కింది.

# ‘పెద్ది’ తర్వాత మారిన బుచ్చిబాబు ప్లాన్ .. ఇక లాంగ్ గ్యాప్‌లకు గుడ్‌బై



టాలీవుడ్‌లో దర్శకుడు బుచ్చిబాబు సాన గురించి మాట్లాడినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆయన కథలపై చూపించే నిబద్ధత. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించే దర్శకుల కంటే, కథను పూర్తిగా సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని పక్కాగా మలిచిన తర్వాతే సెట్స్‌పైకి తీసుకెళ్లే దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఇప్పుడు బుచ్చిబాబు తన పని విధానంలో కీలకమైన మార్పుకు సిద్ధమవుతున్నారనే చర్చ ఇండస్ట్రీలో జోరుగా సాగుతోంది. ‘ఉప్పెన’ సినిమాతో దర్శకుడిగా అద్భుతమైన అరంగేట్రం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నారు. అయితే ఆ సినిమా తర్వాత వెంటనే కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించకుండా, తన రెండో చిత్రానికి అవసరమైన కథ, పాత్రలు, ప్రీ-ప్రొడక్షన్ పనులపై చాలా సమయం కేటాయించారు.వీశీజఱవం దీంతో ‘ఉప్పెన’ తర్వాత ఆయన తదుపరి చిత్రం కోసం అభిమానులు, సినీ పరిశ్రమ దాదాపు కొన్ని సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది. చివరకు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన ‘పెద్ది’ ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ‘పెద్ది’ విజయం బుచ్చిబాబు కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలిచింది. గ్రామీణ నేపథ్యం, భావోద్వేగాలతో కూడిన కథనం, పాత్రల రూపకల్పన, విజువల్ ట్రీట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆయన కథ చెప్పే తీరు, భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించే విధానానికి విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభించాయి. అయితే ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ‘పెద్ది’ తర్వాత బుచ్చిబాబు గతంలా సంవత్సరాల తరబడి విరామం తీసుకోవాలని భావించడం లేదట. కొంతకాలం విశ్రాంతి తీసుకున్న తర్వాత వెంటనే కొత్త కథలపై దృష్టి పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. స్టోరీ డెవలప్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేసి, గతంతో పోలిస్తే చాలా తక్కువ సమయంలోనే తన తదుపరి సినిమాను ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో పోటీ తీవ్రంగా పెరిగింది. ఒక దర్శకుడు వరుస విజయాలను కొనసాగించాలంటే తక్కువ వ్యవధిలోనే కొత్త ప్రాజెక్ట్‌లను ప్రకటించడం కూడా కీలకంగా మారింది. ఈ విషయాన్ని బుచ్చిబాబు కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. అందుకే ఈసారి కథా రచన, ప్రీ-ప్రొడక్షన్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి తదుపరి సినిమాను త్వరగా పట్టాలెక్కించాలని ఆయన భావిస్తున్నారని సమాచారం. ముఖ్యంగా పలువురు స్టార్ హీరోలతో ఆయన కాంబినేషన్‌లపై సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. అయితే ప్రస్తుతం ఆయన పూర్తిగా కొత్త కథ అభివృద్ధిపైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

# 2027 ప్రభాస్ నామ సంవత్సరం.. ఒకటి కాదు మూడు భారీ ట్రీట్స్ ప్లాన్ చేస్తున్న రెబల్ స్టార్



ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాడు. ‘బాహుబలి’ తర్వాత ఆయన క్రేజ్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించగా, ప్రతి సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. అయితే ఈ ఏడాది విడుదలైన ‘రాజా సాబ్’ సినిమా మాత్రం అభిమానులు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే, దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ‘ఫౌజీ’పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 చివర్లో విడుదల చేయాలని భావించినప్పటికీ, ప్రస్తుతం ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం ‘ఫౌజీ’ 2027లో విడుదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. అయితే ఇదే ఇప్పుడు ప్రభాస్ అభిమానులకు మరింత ఆనందాన్ని కలిగిస్తోంది. ఎందుకంటే 2027లో ప్రభాస్ నుంచి ఏకంగా మూడు భారీ ప్రాజెక్టులు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందులో మొదటిగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న ‘స్పిరిట్’ ఉంది. ఈ చిత్రంలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. మరోవైపు ‘బాహుబలి’ ప్రపంచాన్ని మరోసారి తెరపైకి తీసుకొచ్చే యానిమేషన్ చిత్రం ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్’ కూడా 2027లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ‘బాహుబలి’ ఫ్రాంచైజీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో ‘ఫౌజీ’ కూడా అదే ఏడాదిలో విడుదలైతే, ప్రభాస్ అభిమానులకు ఒకే ఏడాదిలో మూడు భారీ ట్రీట్స్ లభించినట్లవుతుంది. దీంతో 2027ను ఇప్పటికే అభిమానులు ‘ప్రభాస్ నామ సంవత్సరం’గా అభివర్ణిస్తున్నారు. భిన్నమైన కథలు, భారీ స్థాయి నిర్మాణ విలువలు, పాన్ ఇండియా మార్కెట్‌లో ప్రభాస్‌కు ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా ‘స్పిరిట్’, ‘ఫౌజీ’, ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్’ చిత్రాలు ఒకే ఏడాదిలో విడుదలైతే భారతీయ సినీ పరిశ్రమలోనే అరుదైన రికార్డులు నమోదయ్యే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు అభిమానుల దృష్టి మొత్తం ఈ ప్రాజెక్ట్‌ల అధికారిక విడుదల తేదీలపైనే ఉంది.



# ‘ది పారడైజ్’ రిలీజ్‌పై క్లారిటీ వచ్చినట్టేనా..

## నాని పాన్ ఇండియా మూవీకి కొత్త రిలీజ్ డేట్ టాక్!

న్యాచురల్ స్టార్ నాని హీరోగా, యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం ‘ది పారడైజ్’పై ప్రేక్షకుల్లో రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ‘దసరా’ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత ఈ కాంబినేషన్ మరోసారి కలిసి పని చేస్తుండటంతో సినిమా ప్రకటించినప్పటి నుంచే భారీ ఆసక్తి నెలకొంది. అయితే ఈ చిత్రం విడుదల తేదీ విషయంలో గత కొంతకాలంగా అనేక వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 మార్చిలో విడుదల చేయాలని మేకర్స్ భావించినట్లు ప్రచారం జరిగింది. అనంతరం సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కారణంగా విడుదలను ఆగస్టుకు వాయిదా వేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆగస్టు విడుదలకు సంబంధించి కూడా అధికారిక ప్రకటన రాకపోవడంతో సినిమా డిసెంబర్‌కు వెళ్లే అవకాశముందని సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం ‘ది పారడైజ్’ను సెప్టెంబర్ 25, 2026న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం ‘ది పారడైజ్’ షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సినిమాను అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని సమాచారం. ప్రతి సన్నివేశాన్ని ప్రత్యేకంగా డిజైన్ చేస్తూ, పాన్ ఇండియా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని మేకింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలుస్తోంది. సినిమా బడ్జెట్ కూడా అంచనాలను దాటి భారీ స్థాయికి చేరినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. అయినప్పటికీ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి నమ్మకంతో ఉన్నారట. కంటెంట్, మేకింగ్ స్కేల్ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో నాని సరసన కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. మరోవైపు కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కీలక ప్రతినాయక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కూడా ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు.అలాగే బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు, తనికెళ్ల భరణి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ తారాగణం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రానికి స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ‘దసరా’ తర్వాత నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సంగీతం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని అభిమానులు భావిస్తున్నారు. ‘ది పారడైజ్’ను కేవలం తెలుగు సినిమా కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com